ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
శుక్రవారం 10, జులై 2026 16 పేజీలు



రైతు ఆశీర్వాద సభకు ఘనంగా ఏర్పాట్లు
గత నెల 30న జరగాల్సిన బహిరంగ సభ నేటికి వాయిదా
వర్షం కారణంగా రెండు మూడు తేదీలు మార్చిన మంత్రులు
జిల్లా వ్యాప్తంగా జిల్లా నలుమూలల నుండి భారీగా జన సమీకరణ
జనం తరలింపులో నిమగ్నమైన అధికార యంత్రాంగం మరోవైపు కాంగ్రెస్ నాయకులు
సభా వేదిక నుండే కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం
సీఎం రేవంత్ రెడ్డి రాకతో జిల్లాలో ఊటెక్కిన రాజకీయం..
ఇప్పటికే జిల్లాలో పర్యటించిన ప్రతిపక్ష నేతలు కేటీఆర్, హరీష్ రావు

# నేడు.. సీఎం రేవంత్‌రెడ్డి రాక

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జిల్లాకు రానున్నారు మధిర నియోజకవర్గం లోని చింతకాని మండలంలో నీ జగన్నాధపురం గ్రామం మత్కేపల్లి క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించే రైతు ఆశీర్వాద సభకు సర్వం సన్నద్ధమైంది. ఒకవైపు అధికారం యంత్రాంగం మరోవైపు కాంగ్రెస్ నాయకులు రైతు ఆశీర్వాద సభ విజయవం తానికి విశేషంగా కృషి చేస్తున్నారు. జిల్లా నలుమూలల నుండి దాదాపు రెండు లక్షలకు పైగా రైతులను మహిళలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అధికార యంత్రాంగం తరపున జిల్లా నలుమూలల నుండి స్వయం సహాయక సంఘాల లోని సభ్యులను తరలించేలా మండల సమైక్య నుండి గ్రామ సమైక్యాల వరకు టార్గెట్లు విధించారు. ఒక్కొక్క వివో నుండి మూడు బస్సులకు సరిపడా మహిళలు కదిలి రావాలని గ్రామీణ అభివృద్ధి ఐకెపి అధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. వారికి సంబంధించిన భోజనం మంచినీటి ఏర్పాట్లు ఏ మండలంలోని అధికారులు ఆ మండలానికి పరిమితమై చేసుకోవాలని జిల్లా అధికారులు సూచించారు.

మరోవైపు రైతు ఆశీర్వాద సభలో పాల్గొని ముఖ్యమంత్రి చేసే ప్రసంగాన్ని వినడం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారు. ఆ పార్టీకి చెందిన జిల్లా కమిటీ తరఫున కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ఆ పార్టీ కిందిస్థాయి కార్యకర్తలకు సూచించారు. మరోవైపు జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు సీఎం ఆశీర్వాద సభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు వారికి సంబంధించిన మధిర, ఖమ్మం ,పాలేరుతో పాటు వైరా, సత్తుపల్లి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ అభిమానులను తరలించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు

వివరాలు 2 లో..



కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ అవినీతిలో పోటీ పడుతున్నాయి
బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు.. ప్రజలతోనే నా పోరాటం
కాళేశ్వరం నుంచి సింగరేణి వరకు.. ప్రభుత్వాలపై కవిత ఫైర్
బీఆర్ఎస్ ఖాతాలోని రూ.1,400 కోట్లు అమరవీరుల కుటుంబాలకు పంచాలి
ప్రజా సమస్యలపై పోటీ పడండి.. వ్యక్తిగత దాడులు మానండి
బీఆర్ఎస్‌లోకి తిరిగి వెళ్లను.. ప్రజల కోసం పోరాటం కొనసాగుతుంది
మూడు పార్టీలపై కల్వకుంట్ల కవిత విమర్శల వర్షం

## సింగరేణి బకాయిలు చెల్లించాలి.. లేదంటే..
# ఉద్యమమే

**కొత్తగూడెం, జూలై 9 ప్రభాతవార్త**
తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గురువారం కొత్తగూడెం పర్యటనలో అధికార, ప్రతిపక్ష పార్టీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బాయి బాట కార్యక్రమంలో భాగంగా పీవీకే5 గనిని సందర్శించి కార్మికులతో గేట్ మీటింగ్ నిర్వహించిన ఆమె, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని పలు ఆరోపణలు చేశారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు బీఆర్ఎస్‌లోకి తిరిగి వెళ్లబోనని స్పష్టం చేసిన కవిత, ఆ పార్టీ ఖాతాలో ఉన్న రూ.1,400 కోట్లను



2వ పేజీలో...

అతిపెద్ద రైతు ఆశీర్వాద సభకు చింతకాని వేదిక
9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా అందించిన వైనం
తక్కువ నీటితో అధిక ఆదాయం వచ్చే పంటలపై దృష్టి పెట్టాలి
రైతు మేళాకు ॥ వేల మంది రైతుల హాజరు



2వ పేజీలో...

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ పునాది

## రైతు మేళాలో పాల్గొన్న భట్టి, తుమ్మల

**చింతకాని, ప్రభాతవార్త జూలై 9:**
రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. మండలం పరిధిలోని మత్కేపల్లి క్రాస్ రోడ్ లో గురువారం నిర్వహించిన మెగా రైతు మేళాకు రైతులు విశేషంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో



ఇల్లందు, కారేపల్లి మండలాలకు యథేచ్ఛగా మట్టి రవాణా
మట్టి మాఫియాకు ఓ సర్పంచ్ భర్త సూత్ర, పాత్రధారి
అనుమతులు లేకుండా జెసిబి, ట్రాక్టర్లు, టిప్పర్లతో మట్టి దందా
అధికార పార్టీ పేరు చెబుతూ అక్రమ మట్టి వ్యాపారం
అనుచరులతో మట్టి దందాను కొనసాగిస్తున్న సర్పంచ్ భర్త
రెవెన్యూ అధికారులు స్పందిస్తారా..?

## కృష్ణ ..కృష్ణ
# ఇదేం మట్టిదందా..!!
## గుట్టలు గుల్ల చేస్తున్న మట్టి మాఫియా



2వ పేజీలో...

ఇల్లందు, ప్రభాతవార్త:

# సింగరేణి బకాయిలు చెల్లించాలి.. లేదంటే ఉద్యమమే

## మొదటి పేజీ తరువాయి..

తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. తమ పార్టీకి భయం లేదని చెబుతూనే ఎన్నికల సంఘానికి వెయ్యికి పైగా ఫిర్యాదులు చేశారని బీఆర్ఎస్‌పై విమర్శించారు. పార్టీ వార్తలు ప్రచురించకుండా ఒత్తిళ్లు తెస్తున్నారని, సోషల్ మీడియాలో అసభ్య ప్రచారం సాగుతోందని ఆరోపించారు. కేటీఆర్ తన సన్నిహితులకు క్విడ్ ప్రో కో ద్వారా అక్రమ అనుమతులు కల్పించారని, హరీశ్‌రావు కాళేశ్వరం వ్యవహారంలో ప్రధాన బాధ్యుడని ఆరోపించారు. బీఆర్ఎస్‌కు సిద్ధాంతం, విధానం లేకుండా పోయిందని, ప్రజా సమస్యలపై పోటీ పడాలని సవాల్ విసిరారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపైనా కవిత తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటి ఎత్తిపోతల విషయంలో రాజకీయ కక్షతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అర కిలోమీటర్ మేర రాతి కట్ట నిర్మిస్తే నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందని సూచించారు. రైతు భరోసా, బోనస్ అమలులో ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. మహబూబ్ నగర్‌లో రైతులపై నమోదైన కేసులు, రౌడీషీట్లు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

సింగరేణి అంశంపై మాట్లాడుతూ... సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం రూ.54 వేల కోట్ల బకాయిలు చెల్లించకపోవడం వల్లే ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. కార్మికులకు కనీస పనిముట్లు, భద్రతా సదుపాయాలు కూడా అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అలియాస్ పేర్ల సమస్య, మెడికల్ బోర్డులు, డిస్మిస్ కార్మికుల అంశాలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ నెల 20లోపు చర్యలు లేకుంటే రామగుండం కేంద్రంగా నిరవధిక దీక్షలు చేపడతామని హెచ్చరించారు. తాడిచర్ల2 బొగ్గు బ్లాక్ కేటాయింపుతో గొప్పలు చెప్పుకోవడం కాకుండా, నిజాం కాలం నుంచి మిగిలిన 16 బొగ్గు బ్లాకులను కూడా సింగరేణికి అప్పగించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరారు.

### అవినీతిపై రెండు పార్టీలూ ఒకటే

ఫీనిక్స్ సంస్థకు వేల కోట్ల విలువైన భూములు కేటాయించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఆ భూముల విస్తరణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని కవిత ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత భూకేటాయింపులన్నింటినీ సమీక్షించి అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

### కూనంనేనిపై విమర్శలు

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సింగరేణి కార్మికుల సమస్యలపై స్పందించడం లేదని కవిత విమర్శించారు. కేంద్రం తీసుకొచ్చిన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా రాష్ట్ర అసెం బ్లీలో తీర్మానం చేయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి రియాజ్ అహ్మద్, మాజీ మంత్రి బోడా జనార్ధన్, జిల్లా నాయకులు దేవుళ్ల వీరన్న, క్రాంతికుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే సీఎం రేవంత్ రెడ్డి రాక

## మొదటి పేజీ తరువాయి..



ఈ నెల 10వ తేదీన సీఎం బహిరంగ సభ ఉంటుందని ఒకరోజు ముందుగానే వెల్లడించారు. ఎ టికేలకు సీఎం రేవంత్ రెడ్డి మధిర నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తొలిసారి పర్యటించడం విశేషం.....

### గత నెల 30న జరగాల్సి న సీఎం సభ నేడు జరుగుతున్న వైనం....

గత నెల 30వ తేదీన మదిర నియోజకవర్గంలోని చింతకాని మండలంలో గల జగన్నాధపురం గ్రామంలో రైతు ఆశీర్వాద సభను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ సభ వేదికనుండే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేయాలని నిర్ణయించారు. ముమ్మరంగా వర్షాలు కురిసినందున ఆరోజు జరగాల్సి న సభను వాయిదా వేసి అదే రోజు హైదరాబాదులో రైతుభరోసా నిధులను విడుదల చేశారు. ఆ రోజు నుండి నేటి వరకు కూడా ప్రతిరోజు రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ అవుతూనే ఉన్నాయి. గురువారం జరుగుతున్న రైతు ఆశీర్వాద సభను మరోవైపు రైతు భరోసా ముగింపు కూడా కాంగ్రెస్ శ్రేణులు వర్ణిస్తున్నారు.

### హీటెక్కిన ఖమ్మం జిల్లా రాజకీయం....

ఖమ్మం జిల్లా రాజకీయాలు ఒకసారి. సీఎం రేవంత్ రెడ్డి రాకతో రాజకీయాలు మరింత కాక పుట్టిస్తున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆ పార్టీ సీనియర్ నాయకుడు తన్నీరు హరీష్ రావులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి నియోజకవర్గాలలో ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. వారికి కౌంటర్ గా జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కౌంటర్ ఇచ్చినప్పటికీ సరైన రీతిలో తిరిగి కొట్టలేదని కాంగ్రెస్ నాయకులు అసంతృప్తిలో ఉన్నారు. ఈ దరిమిల సీఎం రేవంత్ రెడ్డి గురువారం జరిగే బహిరంగ సభలో ప్రతిపక్షాలపై ఎలాంటి భాషలో ఏ రీతిలో విరుచుకుపడతాడు అని జిల్లా ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూనే మరోవైపు రాజకీయంగా ప్రతిపక్షాలకు దీటైన సమాధానం చెబుతారని కాంగ్రెస్ శ్రేణులు విశ్వసిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దూకుడుగా ఉన్న బీఆర్ఎస్ కు రేవంత్ రెడ్డి కళ్లెం వేస్తారని కాంగ్రెస్ కార్యకర్తల ఆశాభయాలను వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు జిల్లాలో నామమాత్రంగా ఉన్న బిజెపిని సైతం రేవంత్ రెడ్డి టార్గెట్ చేస్తారని ఊహాగానాలు ఉన్నాయి. ఏది ఏమైనా గురువారం జరిగే బహిరంగ సభ జిల్లా రాజకీయాలలో హాట్ టాపిక్ గా మారింది. అయితే ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో జిల్లాలో బలంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా సరైన రీతుల స్పందించట్లేదని ప్రజలు గుసగుసలాడుతున్నారు. కేవలం నామమాత్రపు పత్రిక ప్రకటనలతోనే కాలం వెళ్లదీస్తున్నారని విమర్శలు ఉన్నాయి. సీఎం జిల్లాకు వచ్చే తేదీ ప్రకటించే వరకు సీతారామ ఎత్తిపోతల పథకం గురించి కనీసం ఒక్క మాట కూడా మాట్లాడని కమ్యూనిస్టు పార్టీలు సీఎం రాక సందర్భంగా ప్రెస్ మీట్ లు పెట్టి సీతారామను పూర్తి చేయాలని డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందని జిల్లాకు చెందిన పలువురు మేధావులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా రైతు ఆశీర్వాద సభ రాజకీయ సభగా మారే అవకాశం ఉన్నట్లు స్పష్టం అవుతుంది.

# కృష్ణ ..కృష్ణ ఇదేం మట్టిదందా..!!

**ఇల్లందు, ప్రభాతవార్త:**

ఇల్లందు, కారేపల్లి మండలాల పరిధిలో అక్రమ మట్టి తవ్వకాలు రోజురోజుకూ పెచ్చరిల్లుతున్నాయి. సహజ వనరులైన అటవీ ప్రాంత గుట్టలను యథేచ్ఛగా తవ్వుతూ మట్టి మాఫియా కోట్లాది రూపాయల విలువైన సంపదను కొల్లగొడుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధి భర్త అండదండలతో ఈ వ్యవహారం కొనసాగుతోందని గ్రామస్థులు చెబుతున్నారు.

### అధికార పార్టీ పేరు చెప్పి దందా..!

మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు“ అన్న ధీమాతో అక్రమ రవాణాఅధికార పార్టీ పేరును అడ్డుపెట్టుకుని ఎలాంటి అనుమతులు లేకుం డానే జేసీబీలతో గుట్టలను తవ్వించి, ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా ఇల్లందు, కారేపల్లి మండలాలకు మట్టిని తరలిస్తు న్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రెవెన్యూ, అటవీ శాఖల అనుమతులు లేకుండానే ఈ తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు.

### అనుచరులే అండగా.. లక్షల వ్యాపారం..

సర్పంచ్ భర్త కనుసన్నల్లో మట్టి మాఫియా నెట్‌వర్క్ కొంతమంది అనుచ రులను ఏర్పాటు చేసుకుని మట్టి తవ్వకాలు, రవాణా, విక్రయా లను పద్ధతి ప్రకారం నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రతిరోజూ డజన్ల కొద్దీ ట్రాక్టర్లు, టిప్పర్లు మట్టిని తరలిస్తూ లక్షల రూపాయల ఆదాయం పొందుతున్నారని స్థానికులు చెబుతున్నారు. అక్రమ దందా కారణంగా ప్రభుత్వానికి భారీగా ఆదాయం నష్టం వాటిల్లు తోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### గుట్టలు మాయం... పర్యావరణానికి ముప్పు

సహజ సంపదను నాశనం చేస్తూ భవిష్యత్ తరాలకు ప్రమాదంఅక్రమ తవ్వకాలతో గుట్టలు క్రమంగా కనుమరుగవుతుండటమే కాకుండా వర్షపు నీటి ప్రవాహం మారడం, నేల కోత పెరగడం, జీవవైవిధ్యానికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### అధికారుల మోనం ఎందుకు?

ఇంత బహిరంగంగా అక్రమ మట్టి దందా జరుగుతున్నా సంబంధిత రెవెన్యూ, అటవీ, గనుల శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఫిర్యాదులు ఉన్నప్పటికీ తనిఖీలు లేకపోవడం, వాహనాలను స్వాధీనం చేసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

### రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటారా..?

అటవీ ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సహజ వనరులను కాపాడేందుకు అధికారులు వెంటనే స్పందించి మట్టి మాఫియాపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ పునాది

## మొదటి పేజీ తరువాయి..

తెలంగాణ మంత్రివర్గం రైతుల అవసరాలు, వ్యవసాయ రంగ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందన్నారు విత్తనం వేసినప్పటి నుంచి పంట కొనుగోలు వరకు ప్రతి దశలో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమంపై ప్రతిపక్షాలు అనవసర విమర్శలు చేస్తున్నాయని, తమ ప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా చేతల్లో చూపించే ప్రభుత్వమని అన్నారు దశాబ్దాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన నాగార్జున సాగర్, శ్రీరాం సాగర్, కడెం వంటి సాగునీటి ప్రాజెక్టులు నేటికీ రైతులకు నీరందిస్తున్నాయని, గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం కుంగిపోవడం ఆ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి కుటుంబానికి వ్యవసాయంతో అనుబంధం ఉందని, అందుకే ఇక్కడ రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు ప్రభుత్వానికి అనేక సమస్యలు ఉన్నప్పటికీ ధాన్యం, మొక్కజొన్న తదితర పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేశామని తెలిపారు. వ్యవసాయ ఆధునికీకరణ కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని, ఖమ్మం నుంచి ఆదిలాబాద్ వరకు ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును విస్తరిస్తున్నామని తెలిపారు.రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రత్యామ్నాయ పంటలపై శాస్త్రవేత్తలతో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జూలై 10న జరిగే రైతు ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి సహా తెలంగాణ మంత్రివర్గం మొత్తం హాజరవుతుందని అన్నారు.ప్రస్తుతం రైతులకు అందుతున్న ప్రతి నీటి చుక్క కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల ద్వారానే వస్తోందని తెలిపారు. రైతులను మాయమాటలతో మోసం చేసే పార్టీలకు ప్రజలు అవకాశం ఇవ్వబోరని అన్నారు.రైతు సంక్షేమానికి పునాదులు వేసిన ప్రభుత్వాలను రైతులే కాపాడుకుంటారని, ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్న అబద్ధాలను ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. చింతకాని మండలంలో మూడు లక్షల మంది రైతులతో భారీ రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులను రైతులకు అందించాలనే లక్ష్యంతో స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. రైతుల అభివృద్ధికి అవసరమైన ప్రతి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని, శాస్త్రవేత్తలు చెప్పే అంశాలను రైతులు శ్రద్ధగా విని గ్రామాలకు తీసుకెళ్లాలని కోరారు. ఆధునిక సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయంతో పాటు ఫిషరీస్, హార్టికల్చర్ తదితర అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జూన్ 30న నిర్వహించాల్సి న రైతు ఆశీర్వాద సభ వర్షాల కారణంగా జూలై 10వ తేదీకి వాయిదా పడిందన్నారు. తెలంగాణ చరిత్రలోనే అతిపెద్ద రైతు సభను చింతకాని మండలంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. సంప్రదాయ పంటలతోపాటు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని, అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల ద్వారా వచ్చే వేతనం కంటే ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం, ప్రకృతి సహకరించక పోయినా రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు అవసరమైన యూరియాను కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమకూరుస్తున్నామని, యూరియా యాప్ ద్వారా అవసరమైన మేరకే కొనుగోలు చేయాలని సూచించారు. యూరియా యాప్ వల్ల దుర్వినియోగానికి అవకాశం లేకుండా పోయిందన్నారు.రైతులకు వాతావరణ పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నామని, మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి విత్తనాలను అందుబాటులో ఉంచామని తెలిపారు.

ప్రపంచంలో ఉన్న అత్యాధునిక వ్యవసాయ సాంకేతికతను రైతులకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మెగా రైతు మేళా, రైతు ఆశీర్వాద సభ నిర్వహణకు అద్భుతమైన ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం, అధికారులు, సిబ్బందిని మంత్రి అభినందించారు.వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను రైతులకు వివరించేందుకు ఈ మెగా రైతు మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆదర్శ రైతులు అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలను ఇతర రైతులకు పరిచయం చేయడం కూడా ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. పంట మార్పిడి విధానం అమలు చేయడం, ఎరువుల వినియోగాన్ని తగ్గించడం, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటల సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మెగా రైతు మేళా కోసం మొత్తం 150 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖతో పాటు హార్టికల్చర్, ఫిషరీస్, పశుసంవర్ధక శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు మెగా రైతు మేళాకు 5 వేల మంది రైతులు వస్తారని అంచనా వేయగా దాదాపు 11 వేల మంది రైతులు హాజరయ్యారని తెలిపారు. రైతుల కోసం ఆధునిక వ్యవసాయ యంత్రాలు, సాంకేతిక పరికరాలను ప్రదర్శనకు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు ఎలా సాధించాలి, ఆధునిక సాంకేతికతను వ్యవసాయ రంగంలో ఎలా వినియోగించు కోవాలి అనే అంశాలపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పిస్తారని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు విచ్చేయనున్నారని, ఖిరైతు ఆశీర్వాదంఖి పేరుతో మూడు లక్షల మంది రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొంటూ, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఈశ్వరమాధవరంలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ..

### ఉత్సవాల్లో పాల్గొన్న కందాళ దంపతులు

### ఆలయ అభివృద్ధి కొరకు రూ.10 లక్షల భారీ విరాళం అందజేత



**కూసుమంచి, జూలై 9 (ప్రభాతవార్త )**

: కూసుమంచి మండలం, ఈశ్వరమాధవరం గ్రామంలో గురువారం జరిగిన ఆధ్యాత్మిక మహోత్సవంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ, అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు కందాళ దంపతులు హాజరై, స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి భారీ విరాళం...ఆధ్యాత్మికతతో పాటు గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుండే కందాళ ఉపేందర్ రెడ్డి, ఈ ఆలయ నిర్మాణ పనుల కోసం రూ. 10 లక్షల భారీ విరాళాన్ని అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు స్థానిక సర్పంచ్ భారీ ఎత్తున స్వాగతం పలికి పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, మండల మాజీ ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసుకుంటున్న తాసిల్దార్

**వైరా టౌన్ జూలై 9 (ప్రభాతవార్త)**

దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ (సర్) కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా వైరా పెన్షనర్స్ భవన్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వైరా మండల శాఖ పక్షాన విశ్రాంత ఉద్యోగులు. ఓటర్ నమోదు పత్రాన్ని పూర్తి చేసే విషయంలో వయోజనులు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ఓటర్లకు సహకరించాలని సదుద్దేశంతో గత వారం రోజుల నుండి ఉచిత శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుంది. ప్రతిరోజు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. గురువారం వైరా మండల తహసిల్దార్ చేకూరి సురేష్ బాబు ఈ శిబిరాన్ని సందర్శించి విశ్రాంత ఉద్యోగులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. విశ్రాంత ఉద్యోగులు ఇండ్ల దగ్గర విశ్రాంతి తీసుకోకుండా ఓటర్లకు తమ అమూల్యమైన సేవలను అందించడం నిజంగా అభినందనీయమని వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేయనైనది. ఈ సందర్భంగా రాష్ట్ర శాఖ పూర్వ కార్యదర్శి ప్రస్తుత తెలంగాణ పెన్షనర్స్ వాయిస్ సబ్ ఎడిటర్ పైడిపల్లి శరత్ బాబు మాట్లాడుతూ వైరా మండల శాఖ ఖమ్మం జిల్లాలోని అన్ని మండల శాఖలకు ఆదర్శంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైరా మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు చల్లా కృష్ణారావు, మాచర్ల జయశంకర్, ఆర్థిక కార్యదర్శి సామినేని వెంకటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ జి రాధిక బి ఎల్ ఓలు శారద, శ్రీలక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో సర్ పై అవగాహన

**కొణిజర్ల జూలై 09 ప్రభాత వార్త:**



వైరా మున్సిపాటి పరిధిలోని పల్లిపాడులో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ(సర్) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ అసిస్టెంట్ స్టాటిసికల్ ఆఫీసర్ (ఏఎస్ ఓ) తిరుపతి రావు ,జీపీఓ ,బీఎల్వోల సూపర్వైజర్ బాలరాజులు మాట్లాడుతూ సవరణ వల్ల ఓట్లు తొలగించబడతాయనేది అపోహ మాత్రమేనని మ్యాపింగ్ పూర్తయిన వాళ్ళ ఓట్లు ఆగస్టు 1న ప్రదర్శించే ఓటర్ల జాబితాలో ఉంటుందన్నారు. మ్యాపింగ్ పూర్తికాని వాళ్లు అగష్టు 1వ తేది తర్వాత ఎన్నికల సంఘం 11 రకాల సర్టిఫికెట్లలో ఏదో ఒకటి సమర్పిస్తే సరిపోతుందన్నారు. రెండు చోట్ల ఓటు ఉన్నవాళ్లు ఏ ప్రాంతంలో ఓటు హక్కు కావాలో సర్ ఫార్మ్ లో నింపితే సరిపోతుందని రెండవ ఓటు ఉన్న దగ్గర పాము నింపకుండా ఉంటే సరిపోతుందన్నారు. కొత్తగా ఓటు హక్కు పొందాలనుకునే వాళ్ళు ఆన్లైన్లో ఫామ్ 6 పూర్తి చేస్తే సరిపోతుంది అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వాళ్లు ఇతర దేశాలలో ఉండి సొంత ఊరిలో ఓటు హక్కు కావాలనుకుంటే ఆన్లైన్లో ఎన్ ఆర్ఐ ఫాం6(ఏ)లో దరఖాస్తు చేసుకుంటే సరిపోతుంది అన్నారు. ఓటర్ కార్డులో పేరు కానీ అడ్రస్ కానీ తప్పుగా ఉంటే ఆన్లైన్లో ఫామ్ 8లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫాం నింపే విదానాన్ని ఫిజికల్ గా తెలియజేశారు. ఓటర్లు అడిగిన సందేశాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎల్ వో మమత అప్పమ్మ లక్ష్మీ నరసింహారావు ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభ ను విజయ వంతం చేయాలి



**కామేపల్లి, జూలై 9 ప్రభాతవార్త:**

వ చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో శుక్రవారం జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని శాసన సభ్యులు కోరం కనకయ్య, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారా యణ గౌడ్ పిలుపునిచ్చారు. ం కెప్టెన్ బంజర పంచాయితీ సర్పంచ్ అరెం అచ్చమ్మ రవి స్వగృహం లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎ మాట్లాడారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 9రోజులలో 9వేల కోట్లు రైతు ఖాతాలలో జమ చేసిన ఘనత రేవంత్ రె డ్డికే దక్కిందన్నారు. కామేపల్లి మండలం నుండి 10వేల మంది రైతులకు తగ్గకుండా తరలించేందుకం ఏర్పాట్లు చేసినట్లుగా తెలిపారు. ఉమ్మ డి ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఉపముఖ్య మంత్రి భట్టి వి క్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు విశేషంగా కృషి చేస్తున్నట్లుగా తెలిపారు. గత సంవత్సరంలో యూరియా విషయంలో రైతులను ప్రజా ప్రభుత్వం మోసం చేస్తుందని భయాం దోళనకు గురి చేశారని, యూరియా ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం అని తెలంగాణకు సరిపడా యూరియా సరఫరా చేయకుండా ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలని చూసారని గుర్తు చేసారు. ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఋణమాఫీతో పాటు, సబ్సిడిలో పరికరాలతో పాటు,100 శాతం సబ్సిడితో పత్తి విత్తనాలు ఇచ్చిన ఘనత ప్రజా ప్రభుత్వానిది అన్నారు. ప్రజా సంక్షేమం కోసం కోసం పని చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వం పై బురద చల్లేందుకు బిఆర్ఎస్, బిజేపి పార్టీలు ప్రయత్నిస్తున్నాని, వారు ఏన్ని కుట్రలు చేసిన రైతులు సబ్బండ వర్గాలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నాయనే విషయం రేపటి ముఖ్యమంత్రి సభ తో నిరూపితం అవుతుంది అని తెలిపారు. కామేపల్లి మండలం నుండి రైతులు, అన్ని వర్గాల ప్రజానీ కం అధిక సంఖ్యలో పాల్గొని సభని విజయవంతం చేయా లని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు గుజ్జర్లపుడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ కమిటి సభ్యులు పత్తే మహ్మద్, అరెం రవి, కొండాయిగూడెం, కామేపల్లి సొసైటి చైర్మెన్లు ధనియాకుల హనుమంతరావు, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా నాయకులు తోటకూరి శీవయ్య, బాలాజీ నాయక్, స్దానిక కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

**వైరా టౌన్ జూలై 9 (ప్రభాతవార్త)**

మంత్రివర్యులు ధన సరి అనసూయ ( సీతక్క) జన్మదిన వేడుకలు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకూరి కిరణ్ ఆధ్వర్యంలో గొల్లపూడి గ్రామం నందు గల వృద్ధాశ్రమం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శీలం వెంకట నర్సి ా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, ఎదునూరు సీతారాములు, వీరంశెట్టి సీతారాములు, పొదిల హరి నాథ్, లక్ష్మయ్య, మల్లు రామకృష్ణ, పాలేటి నరసింహారావు, అడుసు మల్లి గణేష్, పోలూరి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పాలేరు దివ్య క్షేత్రాలలో వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన



**కూసుమంచి, జూలై 9 (ప్రభాతవార్త ) :**

పాలేరు నియోజకవర్గ పరిధిలో గురువారం ఆధ్యాత్మిక సౌరభం వెల్లివిరిసింది. కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల్లో అత్యంత వైభవంగా నిర్వహించిన నూతన ఆలయాల విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా మాధారేశ్వరుని ప్రతిష్ఠ...కూసుమంచి మండలం ఈశ్వరమాధారంలో శ్రీ పార్వతీ సమేత ఈశ్వర మాధారేశ్వర స్వామి వారి శివలింగ, ధ్వజస్తంభ, చండీశ్వర ప్రతిష్ఠాపనలు శాస్త్రోక్తంగా సంపన్నమయ్యాయి. వీటితో పాటు నవగ్రహ, నాగేంద్రస్వామి, గ్రామ దేవతల విగ్రహాలను ప్రతిష్ఠించారు. మూడవ రోజు వేడుకల్లో భాగంగా జరిగిన వేదమంత్ర హోమాలు, స్థిర యంత్ర స్థాపన, మహా పూర్ణాహుతి క్రతువుల్లో పాల్గొన్న పొంగులేటి మాధురికి అర్చకులు స్వాగతం పలికి వేదాశీర్వచనం అందించారు. నూతన వధూవరులకు ఆశీస్సులు...అదేవిధంగా పాలేరు గ్రామంలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని పొంగులేటి మాధురి నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా బహూకరించారు.

## దశాబ్దాల దారి సమస్యకు పరిష్కారం

**కామేపల్లి, జూలై 9 ప్రభాతవార్త :**

దశాబ్దాలుగా రహదారి సక్రమంగా లేకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వ్యవసాయ భూములకు వెళ్లే దారి బాగోకపోవడంతో రైతులు తమ పంటలను మార్కెట్‌కు తరలించడంలో, వ్యవసాయ పనిముట్లను తీసుకెళ్లడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయా న్ని రైతులు గ్రామ పంచాయ తీ పాలకవర్గం దృష్టికి తీసుకె ళ్లారు. వెంటనే స్పందించిన పంచాయతీ సభ్యులు ఈ సమస్యను ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకె ళ్లారు. వారి చొరవతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రహదారి మరమత్తు పనులు చేపట్టేందుకు అనుమతి లభించింది. దీంతో గురువారం సర్పంచ్ జాయ్ లూసీ చేతుల మీదుగా మరమ్మతు పనులను ప్రారంభించారు. దశాబ్దాలుగా ఉన్న దారి సమస్య తీరనుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి పంచాయతీ ఎప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## కనకమ్మ మృతదేహానికి నివాళులర్పించిన నాయకులు,

**కామేపల్లి, జూలై 9 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య మాతృ మూర్తి అంతోటి కనకమ్మ (80) అనారోగ్య కారణాలతో గురువారం మృతి చెందింది. కనకమ్మ మృతదేహంపై స్థానిక సర్పంచ్ అజ్మీర బుల్లి హరి నాయక్, ఉపసర్పంచ్ అజ్మీర నాగమణి, బిఆర్ఎస్ మండల నాయకులు సామ మోహన్ రెడ్డి, కాట్రాల రాంబాబు, గడ్డం వెంకటేశ్వర్లు, అజ్మీర రాజు నాయక్, కన్నమాల రాంబాబు, జల్లి రాములు, దారావత్ రామదాసు నాయక్, పులసం శీను, మొర్రి మేకల నాగయ్య, గోపి, గ్రామస్తులు, రాజకీయ పక్షాల నాయ కులు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. కనకమ్మ మృతి పట్ల సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గింజల నరసింహా రెడ్డి, ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మాజీ సర్పంచ్ అజ్మీర రామదాసు నాయక్, కొర్ర రాము లు, అజ్మీర శివ, యన్నమాల సుశీల, బండి నరసింహారావు, భూక్య సీతారా ములు, అజ్మీర పాపియ, తంగెళ్ళపల్లి తిరుపతయ్య, బందర్ తదితరులు కూడా కనకమ్మ మృతదేహానికి నివాళులర్పించా రు. కుటుంబ సభ్యులను పరామర్శిం చారు.

# ఎట్టకేలకు స్పందించిన ఐటీసీ యాజమాన్యం

**- 24 గంటల ధర్నా తర్వాత చర్చలు సఫలం**

**- రూ.15 లక్షల పరిహారం, మృతుని భార్యకు బిపిసి స్కూల్లో అటెండర్ ఉద్యోగం, ఇద్దరు పిల్లలకు ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య**



**సారపాక, ప్రభాతవార్త:** బూర్గం పహాడ్ మండల పరిధిలోని సారపాక లోని ఐటిసి పిఎస్పీడీలు పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుడు మధ్యాహ్న భోజన సమయంలో అవుట్ పాస్ రాయించుకుని ఇంటికి వచ్చి గుండెపోటుతో మృతి చెందిన వరికూటి నరసింహారావు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుని కుటుంబం,కార్మిక సంఘాలు చేపట్టిన ఆందోళనకు ఎట్టకేలకు ఫలితం లభించింది.మృతదేహంతో ఐటీసీ గేటు ముందు కార్మికులు 24 గంటలకు పైగా ధర్నా నిర్వహించారు. దీంతో యాజమాన్యం చర్చలకు దిగింది. పార్టీలకతీతంగా ఐటీసీ యాజమాన్యానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. యాజమాన్య మొండి వైఖరిని నిరసిస్తూ మృతుని కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు.ఐటీసీ యాజమాన్యంతో అన్ని యూనియన్ల నాయకులతో జరిగిన చర్చలు సఫలమయ్యాయి.చర్చల్లో కుదిరిన ఒప్పందం ప్రకారం రూ. 15 లక్షల ఎక్స్‌గ్రేషియా మృతుని కుటుంబానికి చెల్లింపు మృతుని భార్యకు బిపిసి స్కూల్లో అటెండర్ ఉద్యోగం ఇద్దరు పిల్లలకు ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య అందిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది.యాజమాన్యం ఇచ్చిన హామీలతో కార్మికులు ధర్నాను విరమించి మృతదేహాన్ని తరలించారు. ఐటీసీ వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డి.ఎస్.పి సతీష్ కుమార్ ఆదేశాలతో స్థానిక ఎస్సై మెడ ప్రసాద్ అదనపు ఎస్ఐ నాగబిక్షం పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# సారపాక సాయిబాబా ఆలయంలో ఘనంగా అన్నప్రసాద వితరణ

**- బాబా రథం తయారీకి రూ. 3.50 లక్షల విరాళం ప్రకటించిన తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్**

**- తొలి విడతగా ఆలయ కమిటీకి రూ. 2 లక్షల నగదు అందజేత**



**సారపాక, ప్రభాతవార్త:** బూర్గంపాడు మండలం సారపాకలోని శ్రీశ్రీశ్రీ శిరిడి పుష్కర ద్వారకా సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా బాబా వారికి ఉదయం నుంచే ప్రత్యేక అభిషేకాలు, నయనానందకరంగా పూల అలంకరణ, భజనలు, మధ్యాహ్న హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్తులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా వారిని దర్శించుకున్నారు. ఈ వారం అన్న ప్రసాద వితరణ దాతలుగా వ్యవహరించిన మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ, విజయరేణుక దంపతులు ఆలయాన్ని సందర్శించి బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సదరు దాతల దంపతులను శాలువాలు, పూలదండలతో ఘనంగా సత్కరించి, బాబా వారి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయిబాబా వారిని దర్శించుకుని పూజలు చేయడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని వంశీకృష్ణ ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు.ఆలయంలో ప్రతి ఏటా బాబా వారి ఊరేగింపునకు రథం లేక ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆలయ కమిటీ సభ్యులు ఇటీవల వల్లూరిపల్లి వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన తానా ( తానా) మాజీ అధ్యక్షుడు, తాళ్లూరి పంచాక్షరయ్య కుమారుడైన తాళ్లూరి జయశేఖర్ నీలిమ దంపతులు ( యు ఎస్ ఏ) బాబా వారి ఊరేగింపు రథం తయారీకి అయ్యే మొత్తం ఖర్చు సుమారు రూ. 3,50 వేలు అందజేస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగా తొలి విడతగా రూ. 2 లక్షల నగదును వల్లూరిపల్లి వంశీకృష్ణ, విజయరేణుక దంపతుల చేతుల మీదుగా ఆలయ కమిటీకి అందజేశారు.

# విద్యార్థులకు బ్యాగ్‌లు నోట్ పుస్తకాలు పంపిణీ



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలం కే.దుమ్ముగూడెం గ్రామంలో నున్న ఎంపీపీఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శ్రీనృసింహ సేవా వాహిని సంస్థ భద్రాచలం వారి ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి విద్యార్థులకు బ్యాగ్ లు నోట్ పుస్తకాలు ఇతర స్టేషనరి సామాగ్రి కిట్లు గురువారం అందించార ఈ సందర్భంగా డా.కృష్ణ చైతన్యస్వామి మాట్లాడుతూ విద్య అనేది పేదరికాన్ని నిర్మూలించే సాధనమని పల్లెల్లో ప్రతిఒక్కరూ గొప్ప గొప్ప చదువులు చదివి దేశానికి సేవచేసే శక్తులుగా ఎదగాలని అక్షరం మన ఆయుధం అయితే విజయం మన బానిస అవుతుందని అన్నారు మన్యంలో ప్రతి గుడిసెలో విద్యావెలుగులు నింపాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం కొన్నివేలాది మంది విద్యార్థులకు వారికి కావాల్సిన సామాగ్రిని అందించి ప్రోత్సహిస్తున్నామని మన్యంలోని ప్రతి ఇంట్లో అక్షరకుసుమాలు విరబూయాలని పేద విద్యార్థులకు శ్రీనృసింహ సేవా వాహిని ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటుందని అన్నారు ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన చైతన్య స్వామివారికి పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో గిర్ధావర్ కల్లూరి వెంకటేశ్వరరావు జి పి ఓ వెంకట్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడుగా రవి నియామకం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గంగోలు గ్రామానికి చెందిన కుషిని రవిని ఆ పార్టీ నియమించిందిఈ సందర్భంగా కుషిని రవి మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవి ప్రసన్న జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల రమేష్ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణకి కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని, ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారం పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని ఆయన తెలిపారు.

# ఎస్ఐఆర్ సర్వేను పరిశీలించిన తహసిల్దార్

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ సర్వేను మండల తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ గురువారం పరిశీలించారు మండల పరిధిలోని సీతారాంపురం గ్రామం వద్ద 125వ పోలింగ్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు ఈ సందర్భంగా బిఎల్ఓ లకు తగు సూచనలను చేశారు అలాగే మరికొన్ని పోలింగ్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న సర్వేను స్వయంగా పరిశీలించి తగు సూచన సలహాలు చేశారు ఈ కార్యక్రమంలో గిర్ధావర్ కల్లూరి వెంకటేశ్వర్లు జూనియర్ అసిస్టెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు






# భద్రాచలంలో జూలై 18న ప్రత్యేక లోక్ అదాలత్

**- న్యాయమూర్తి శివనాయక్**

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :** రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల



మేరకు ఈనెల (జూలై) 18వ తేదీన భద్రాచలంలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు స్థానిక న్యాయమూర్తి శివనాయక్ తెలిపారు. ఈ లోక్ అదాలత్ నిర్వహణపై భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులతో ఆయన ఒక ప్రత్యేక కోఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శివనాయక్ మాట్లాడుతూ... ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న చెక్ బౌన్స్ (చెక్ కేసులు) కేసుల పరిష్కారం కొరకు ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి బార్ అసోసియేషన్ కార్యవర్గం, న్యాయవాదులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. అలాగే, సుదీర్ఘకాలంగా కోర్టుల చుట్టూ తిరగకుండా, ఈ అవకాశాన్ని ప్రజలు, కక్షి దారులు సద్వినియోగం చేసుకొని తమ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కోఆర్డినేషన్ మీటింగ్‌లో భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొడాలి శ్రీనివాసన్, కార్యవర్గ సభ్యులు మరియు స్థానిక న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోదావరి ఉగ్రరూపం దాల్చకముందే కరకట్ట పనులను పూర్తి చేయాలి

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలంలో నూతన కరకట్ట పనులు సకాలంలో పూర్తి కాకపోవడం పట్ల లోతట్టు ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. జూలై నెల వచ్చిందంటేనే గోదావరి నది ఉగ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని, ఈ తరుణంలో అసంపూర్తిగా ఉన్న కరకట్ట పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమంది నాగేశ్వరరావు ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోతట్టు ప్రాంత ప్రజలను వరద ముప్పు నుండి రక్షించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023వ సంవత్సరంలోనే నూతన కరకట్ట నిర్మాణ పనులను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని గుర్తుచేశారు. అయితే, మూడేళ్లు గడుస్తున్నా నేటికీ ఈ పనులు పూర్తికాకపోవడం అధికారుల, పాలకుల నిరక్ష్యాన్లికి నిదర్శనమని మండిపడ్డారు. ముఖ్యంగా నేషనల్ హైవే (జాతీయ రహదారి) రోడ్డు వద్ద కరకట్ట బిట్ పనులు ఇప్పటికీ అసంపూర్తిగానే మిగిలిపోయాయన్నారు.ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో ఎప్పుడు ఏ క్షణంలో గోదావరి ఉప్పొంగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని,పనులు ఇలాగే వదిలేస్తే లోతట్టు ప్రాంతాల ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. కావున, ఇప్పటికైనా జాతీయ రహదారుల సంస్థ అధికారులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరస్పర సమన్వయంతో వ్యవహరించి, తక్షణమే నిధులు విడుదల చేసి ఈ అసంపూర్తి కరకట్ట పనులను పూర్తి చేయాలని ఆయన కోరారు. నిరక్ష ్యల్లి వీడి ప్రజల ప్రాణరక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత

## 1500 మంది పోలీసులతో భారీ బందోబస్తు

## పోలీసులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

## భద్రతా విధులపై దిశానిర్దేశం చేసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, జగన్నాథపురంలో శుక్రవారం ఏర్పాటు చేసిన రైతు ఆశీర్వాద సభకు విచ్చేయనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశమైన పోలీస్ కమిషనర్ సునీల్ దత్ భద్రతా ఏర్పాట్లు, విధుల నిర్వహణ, సమన్వయంపై సమగ్ర దిశానిర్దేశం చేశారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులకు, సిబ్బందికి సభ వేదిక సమీపంలో ప్రత్యేక బ్రీఫింగ్ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సభా ప్రాంగణం మొదలు, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు ఇతర కీలక ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పోలీస్ అధికారులతో సమీక్షి ంచారు. ముఖ్యమంత్రి పర్యటన భద్రతా ఏర్పాట్లలో భాగంగా సుమారు 1500 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని బందోబస్తే



విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేటాయిం చిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలకు తావులేకుండా విధులు నిర్వర్తించాలని సీపీ సూచించారు. పోలీసు అధికారులకు విధి నిర్వహణలో పాటించాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం, వీఐపీ భద్రత తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీ లు సారంగపాణి, తిరుపతి రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు. బందోబస్తే ఫోర్స్ :అడిషల్ డీసీపీ లు 04ఏసీపీలు 12సీఐ, ఆర్ఎస్ఐ లు 51ఎస్ఐ, ఎస్ఐ 151ఏ ఎస్ఐ, హెచ్ సి, పిసి, హెచ్ జి లు మొత్తం కలిసి 1300 బందోబస్తు విధుల్లో పాల్గొంటారు.

# జన జాగరణ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**కొత్తగూడెం లీగల్, జూలై 9 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్సిపిఎస్ఈయూ) తరపున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ శాఖ ఉద్యోగులు గురువారం జన జాగరణ యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈనెల 11వ తేదీన భద్రాచలం నుండి రాష్ట్రవ్యాప్తంగా జరుగు యాత్ర భద్రాచలం నుండి ప్రారంభం అవుతుందని, 33 జిల్లాలు తిరిగి చివరగా హైదరాబాదులో భారీ బహిరంగ సభ ఆగస్ట్ 23వ తేదీన జరుగుతుందని జ్యూడిషల్ డిపార్ట్మెంట్ తరఫున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సి పి ఎస్ టీం మెంబర్ మరియు జ్యుడీషియల్ రిప్రెంసెన్టేటివ్ ఎస్.కే.మజహార్ అహ్మద్ తెలిపారు. 2023 ఎలక్షన్ కి ముందు కాంగ్రెస్ పార్టీ తరఫున సీఎం అభ్యర్థి రేవంత్ రెడ్డి అప్పటి ఎలక్షన్లలో హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ లో బహిరంగ సభలో తెలంగాణ ఉద్యోగులకు పాత పెన్షన్ అమలుపరిచే విధానాన్ని మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేస్తామని ప్రకటించారని మజహార్ అహ్మద్ తెలిపారు. మజహార్ అహ్మద్ మాట్లాడుతూ (సిపిఎస్) కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీము ను రద్దు చేయాలని




మరియు ఓల్డ్ పెన్షన్స్ స్కీము ను వెంటనే పునరుద్ధరించాలని ఇంకా దానికి కావలసిన కార్యచరణ వెంటనే చేపట్టాలని ప్రభుత్వానికి హెచ్చరించారు చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో న్యాయశాఖ ఉద్యోగుల తరఫున మీనా కుమారి, ప్రమీల, యదా రమణ, తాజుద్దీన్ బాబా, రామ తులసి, విజయలక్ష్మి ్ర, కవిత, కరుణాకర్, ఇతర న్యాయ శాఖ ఉద్యోగులు భారీ ఎత్తున పాల్గొన్నారు. జూలై 11వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు జరగబోయే జన జాగరణ యాత్రలో న్యాయశాఖ ఉద్యోగులు కూడా భారీ ఎత్తున పాల్గొన్న పోతున్నామని ప్రకటించారు.

# పీఆర్పీ బకాయిలు చెల్లించి.. పే అప్‌గ్రేడేషన్ అమలు చేయాలి

## - 11వ రోజుకు చేరిన సీఎంఓఏఐ అధికారుల రిలే

## నిరాహార దీక్షలు

**రుద్రంపూర్, జూలై 9 (ప్రభాతవార్త):** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఎంఓయఏఐ) ఆధ్వర్యంలో చేపట్టిన ఎగ్జిక్యూటివ్ అధికారుల రిలే నిరాహార దీక్షలు గురువారం 11వ రోజుకు చేరుకున్నాయి. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన దీక్షలో అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి, చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని పీఆర్పీ బకాయిలను వెంటనే చెల్లించాలని, పే



అప్‌గ్రేడేషన్‌ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. అధికారుల న్యాయమైన డిమాండ్లను సింగరేణి యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. అధికారుల సమస్యలు పరిష్కరించే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని సీఎంఓఏఐ నాయకులు స్పష్టం చేశారు. రిలే నిరాహార దీక్షల్లో కొత్తగూడెం ఏరియాకు చెందిన అధికారులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# ఆసరా లేక..అడుగడుగున అవస్థలే..?

- పెన్షన్ ఇచ్చి బతికించండి సీఎం సారూ..
- చేయూత పింఛను రాక ,రోడ్డున పడుతున్న దైన్యం వారిది..
- వృద్ధులు,వికలాంగులు,వితంతువులు, ఒంటరి మహిళలు తదితర పేద వర్గాల గోడు వినే దేవుడే లేడా..?
- అర్హత ఉండి ఏళ్ళు గడుస్తున్నా పెన్షన్కు నోచుకోని దుస్థితి..
- ప్రజా ప్రభుత్వంలోనైనా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేసి సాయం చేయాలని పెన్షన్ దారులు వేడుకోలు..

**కొణిజర్ల జూలై 09ప్రభాతవార్త:** సమాజ పొద్దులో కొందరిని విధివంచించి, మరికొందరికి వయసు మీద పడి వృద్ధాప్యపు అంచున నెట్టబడి, సరైన ఆదరణ లేక అభాగ్యులను చేసి వెక్కిరించి వంటరిపాలైన దైన్య బతుకులను .. ఆదరణ కల్పించి అక్కున చేర్చుకోవాల్సిన సాటి కుటుంబ సభ్యులే , వారిపట్ల హీన భావంతో చూస్తున్న దుర్భరం వారిని అడుగడుగునా అవస్తలపాలు చేసి వెంటాడుతుడడంతో , చేసేది లేక రోడ్డున పడి ఆసరా కల్పించి ఆదుకొండని చేతులు చాస్తున్న దుస్థితిలో నెట్టబడి.. చేసేది లేక..సీఎం సారూ ..ప్రభుత్వం నుండి వచ్చే కొత్త "చేయుత పెన్షన్లు ఇచ్చి కడుపు నింపి ఆదుకోండని ..నేడు తెలంగాణ రాష్ట్రంలోని ఒక్కో జిల్లాలో వేల సంఖ్యలో ఉన్న వృద్ధులు ,వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత ,గీతా, బీడీ, కార్మికులు వంటి పేద వర్గాలకు చెందినవారు ప్రాధేయ పడుతున్నారు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వ హయాం చివరినుండి నేటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొలువుదీరి, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చి, మొత్తం మీద సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ అమలుకు నోచుకోకపోవడంతో.. ఆదరణ కరు వైన బతుకు జీవులకు చేద్దామంటే పని చేతకాదు, వట్టి చేతులతోపొద్దు కడగపడంతో,కడుపు నిండేదెట్ల బతుకు బండి సాగేదెట్లాని,చేతులు చాచి రోడ్డున పడి సాయం కోసం అర్థించాల్సిన దుస్థితిలోకి జారుతున్నామని, మా గోడు విని దేవుడే లేడా అంటూ పలువురు వృద్ధులు , వికలాంగులు వాపోతున్నారు. పేదల పక్షపాతిగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ , సీఎం రేవంత్ సారూ.. మన ప్రజా ప్రభుత్వంలో నైనా అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత పెన్షన్లు మంజూరు చేసి కడుపు నింపి ఆదుకొని , ఆసరా కల్పించి బతికించమని ముక్త కంఠంతో వృద్ధులు వికలాంగులు, పేద వర్గాల ప్రజలు వేడుకొని ప్రాధేయపడుతున్నారు.

**- పని చేతకాదు.. మందులు కొనుక్కునే స్తోమతలేదు..**

కొనిజర్ల మండల పరిధిలో చిన్న మునగాల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అనే వికలాంగుడు గత ఐదు సంవత్సరాల క్రితం. ఆటో యాక్సిడెంట్ కి గురై,పక్షవాతం వచ్చి చేయి కాలు చచ్చుబడి పనిచేయలేని స్థితిలో ఉండి , కనీసం మందులు కొనుక్కోవటానికి కూడా స్తోమత లేక పూట పడాల్సిన దుస్థితి ఏర్పడిందని , ప్రభుత్వం నుండి పింఛను సహాయం కోసం దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు గడుస్తున్నా ఇవ్వలేదని, ఇకనైనా ప్రభుత్వం ఆసరా కల్పించి పింఛన్ ఇస్తే బతుకు బండి సాగుతుందని తన ఆవేదన తెలపడం జరిగింది.

# అక్రమ గంజాయి స్వాధీనం...

## - ముగ్గురు నిందితుల అరెస్ట్: ఇన్స్పెక్టర్ మోహన్ బాబు

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** నగరంలోని ప్రకాశ్ నగర్ పుచ్చకాయల కృష్ణయ్య వెంచర్ ప్రాంతంలో అక్రమంగా ఎండు గంజాయిని కలిగి ఉన్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు తెలిపారు. లి నిందితులను తనిఖీ చేయగా, వారి వద్ద నుండి సుమారు 110 గ్రాముల ఎండు గంజాయి, రెండు ప్లాస్టిక్ బాంగ్ బాటిళ్లు (ఒకటి తెలుపు రంగు, మరొకటి నీలం రంగు) ఒక అగ్గిపెట్టె స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు 5,500/ రూపాయలు వరకు ఉంటుందని పేర్కొన్నారు. దర్యాప్తులో ప్రధాన నిందితుడు (తి1) ఒడిశా రాష్ట్రంలోని సైనతల ప్రాంతానికి చెందిన వ్యక్తి వద్ద నుండి సుమారు 500 గ్రాముల గంజాయిని రూ.5,000/లకు కొనుగోలు చేసి, ఖమ్మంకు తీసుకువచ్చినట్లు వెల్లడైంది. అనంతరం అందులో కొంత భాగాన్ని వినియోగించి, మిగిలిన గంజాయిని చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఒక్కో ప్యాకెట్‌ను రూ.500/ చొప్పున విక్రయిస్తూ అక్రమ లాభం పొందుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. నిందితులు ముగ్గురు కలిసి ప్లాస్టిక్ బాంగ్ బాటిళ్ల సహాయంతో గంజాయిని సేవించేందుకు సిద్ధమవుతుండగా, పెట్రోలింగ్ నిర్వహిస్తున్న వారిని పట్టుకుని అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎన్‌డీపీఎస్ చట్టం, 1985లోని సెక్షన్ 8() / 20()()(తి), 27() కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వివరించారు. గంజాయి సరఫరా చేసిన ఒడిశా రాష్ట్రానికి చెందిన నిందితుడిని అరెస్ట్ చేసేందుకు చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్100 ద్వారా సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, ప్రభుత్వం నిషేదించిన గంజాయిని ఎవరైనా రవాణా చేసిన విక్రయించిన, వినియోగించే వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా దేపంగి వెంకటరమణ

**అశ్వాపురం, ప్రభాతవార్త జూలై 09:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా దేపంగి వెంకటరమణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ కు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుళ్ళూరి బ్రహ్మయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని దే పంగి వెంకటరమణ పేర్కొన్నారు.

# అప్రమత్తమైన అశ్వాపురం పోలీసులు

## - పమాదకర గుంత వద్ద హెచ్చరిక బోర్డులు

**అశ్వాపురం, ప్రభాతవార్త, జులై 08:** అశ్వాపురం మండలంలోని



గొల్లగూడెం సీతారామ ప్రాజెక్టు బ్రిడ్జి వద్ద నుండి మొండికుంట గ్రామం వరకు అశ్వాపురం పోలీసులు కొత్తగూడెం నుండి మణుగూరు వెళ్ళు ప్రధాన రహదారిపై ప్రమాదకరమైన పరిస్థితులు ఉన్న స్థానాల్లో హెచ్చరిక బోర్డులు, రేడియం స్టిక్కరింగ్ తో ఏర్పాటు చేశారు. మొండికుంట పెట్రోల్ బంక్ సమీపంలో మణుగూరు-కొత్తగూడెం ప్రధాన రహదారి పక్కన ఉన్న ప్రమాదకర గుంతను అశ్వాపురం పోలీసులు గురువారం గుర్తించారు. ఇటువంటి గుంతలు గొల్లగూడెం నుండి మొండి వరకు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ అన్నింటికీ రేడియం స్టిక్కరింగ్ తో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ గుంతలు కనిపించకపోవడంతో వాహనదారులకు ప్రమాదం సంభవించే అవకాశం ఉందని భావించిన పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో గుంత వద్ద హెచ్చరికగా డివైడర్‌ను ఏర్పాటు చేసి, వాహనదారులు అప్రమత్తంగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. పోలీసుల సమయోచిత స్పందనతో ప్రమాదాలను ముందుగానే నివారించేందుకు చేసిన ఈ చర్యపై స్థానికులు, వాహనదారులు ప్రశంసలు వ్యక్తం చేస్తూ "శభాష్ అశ్వాపురం పోలీసులు" అంటూ అభినందిస్తున్నారు.

## రేపు జీఎంపీఎస్ అమరవీరుల స్ఫూర్తి యాత్ర ముగింపు సభ

కొత్తగూడెం టౌన్, జూలై 9 ప్రభాతవార్త: జీఎంపీఎస్ ఏర్పాటు 30 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా సంఘంలో పనిచేస్తూ మృతి చెందిన నాయకుల కుటుంబాలను పరామర్శించే అమరవీరుల స్ఫూర్తి యాత్ర జూలై 11న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చేరుకోనుందని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు తెలిపారు. సుజాతనగర్ మండలం గరిబ్‌పేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అమరజీవులు కాసాని ఐలయ్య, బండారి వెంకటేశ్వర్లు, కొంపెల్లి ఐలయ్య కుటుంబాలను యాత్ర బృందం పరామర్శిస్తుందని చెప్పారు. అదే రోజు సాయంత్రం సుజాతనగర్‌లోని కాసాని ఐలయ్య స్థూపం వద్ద జరిగే ముగింపు సభను విజయవంతం చేయాలని గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మర్రి మల్లికార్జునరావు అధ్యక్షత వహించగా, సంఘం నాయకులు మర్రి మురళీకృష్ణ, జక్కుల రాజు, కట్టబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## సూపర్ ఎల్‌నినోపై రైతులకు అవగాహన కల్పించాలి: మంత్రి ఉత్తమ్

కొత్తగూడెం, జూలై 9 ప్రభాతవార్త: సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని, సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో వరి సాగు చేయవద్దని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. రాష్ట్రంలో వర్షపాతం లోటు కొనసాగుతోందని, జలాశయాల్లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని మంత్రులు సూచించారు. జూలై 15 తర్వాత జలాశయాల్లో నీటి నిల్వలను సమీక్షి ంచి రైతులకు పంటలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ



చేయనున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటకలో వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షి ంచాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాలో గ్రామసభలు, రైతు వేదికల ద్వారా ఎల్‌నినో ప్రభావం, పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేస్తున్నామని చెప్పారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి ప్రభుత్వ ఆదేశాలను సమర్థంగా అమలు చేయాలని సూచించారు.

## దేశంలో తొలి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభం

### - ఐడీఓసీ నుంచి వర్చువల్‌గా కార్యక్రమాన్ని వీక్షించిన కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 9 ప్రభాతవార్త: దేశంలోనే తొలి యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (వైఐపిఈఎస్ యూ) ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గురువారం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడీఓసీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ వర్చువల్ విధానంలో వీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... యువతలో క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వం, ఆరోగ్యకర జీవనశైలిని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ విశ్వవిద్యాలయం కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ప్రపంచ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు క్రీడా విద్య, పరిశోధన, సాంకేతికత, ఆవిష్కరణలకు ఈ యూనివర్సిటీ విశిష్ట వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. యూనివర్సిటీలో ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ సైన్సెస్, స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్, స్పోర్ట్స్ టెక్నాలజీ, స్పోర్ట్స్



మెడిసిన్, ఫిజికల్ లిటరసీ, పరిశోధన, హైపెర్ఫార్మెన్స్ స్పోర్ట్స్ తదితర విభాగాల్లో విద్య, శిక్షణ, పరిశోధనా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కార్యక్రమంలో వెల్లడించారు. క్రీడలను వృత్తిగా ఎంచుకునే యువతకు నాణ్యమైన విద్య, శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఈ విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషించనుందని అధికారులు తెలిపారు. ఐడీఓసీలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి ఎం. పరంధామ రెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారం రాథోడ్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వర్లరావు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చంద్రమోహన్, విద్యాశాఖ సహాయ సంచాలకుడు శంభు ప్రసాద్, ఐటీడీఏ స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి వి. నరేష్ కుమార్, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో మురుగు కంపు..

### - ప్రయాణికులకు నరకయాతన
### - మురుగుదొడ్ల డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిని దుర్వాసన..
### - వర్షాకాలంలో అంటువ్యాధుల భయం

కొత్తగూడెం టౌన్, జూలై 9 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆర్టీసీ బస్టాండ్‌లో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. బస్టాండ్‌లోని మరుగుదొడ్ల నుంచి వెళ్లే డ్రైనేజీ పైపులు పలు చోట్ల పగిలిపోవడంతో మురుగునీరు బయటకు చేరి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు, మహిళలు, చిన్నారులు, దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రస్తుతం వర్షాకాలం కావడంతో డ్రైనేజీ నీరు నిల్వ ఉండి దోమలు, ఈగలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ పరిస్థితులు డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలు, ఇతర అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదాన్ని మరింత పెంచుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా నలుమూలల నుంచి ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు వచ్చే బస్టాండ్‌లో పరిశుభ్రత లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు. మరుగుదొడ్ల నిర్వహణ, డ్రైనేజీ మరమ్మతులు, మురుగునీటి పారుదలపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, స్థానిక వ్యాపారులు కోరుతున్నారు.ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బస్టాండ్‌లో డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా పునరుద్ధరించి, నిత్యం పారిశుధ్య చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. లేదంటే చిన్న సమస్య పెద్ద ఆరోగ్య సంక్షోభంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.



దుర్వాసన వెదజల్లుతున్న డ్రైనేజీ

## చర్చి పునర్నిర్మాణానికి సహకరించండి

కొత్తగూడెం టౌన్, జూలై 9 ప్రభాతవార్త: కొత్తగూడెం కార్పొరేషన్ పరిధి గంగా హుస్సేన్ బస్తీలో చర్చి పునర్నిర్మాణానికి స్థానికులు సహకరించాలని నీ ప్రార్థనా మందిరం నిర్వాహకులు కోరారు. గురువారం చర్చి పునర్నిర్మాణ స్థలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గంగబీషన్ బస్తీలో 2011 సంవత్సరం నుంచే నీ ప్రార్థనా మందిరం చర్చి ఉందని, కాలక్రమేనా చర్చి శిథిలావస్థలోకి చేరడంతో 2025లో తొలగించడం జరిగిందని, అదే స్థలంలో కొత్తగా నిర్మాణం చేపట్టాలని పనులు మొదలుపెట్టిన క్రమంలో గత ఏడాదిగా నీ ప్రార్థనా మందిరంలో ప్రార్థనలు చేసుకునే వందలాదిమంది అవస్థలు పడుతున్నారని, నిర్మాణ పనులు అడ్డుకునే వారిపై పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





## అన్ని వర్గాల ప్రజల్లో స్నేహభావం పెంపొందించేవే కొడి పీరీల ఉత్సవాలు

### - పాత పాల్వంచ కొడి పీరీల ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ, జూలై 9 ప్రభాతవార్త:



అన్ని వర్గాల ప్రజల్లో స్నేహభావం సోదర భావం పెంపొందించేలా కొడి పీరీల ఉత్సవాలు జరుపుతున్నారని డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలో గత 10 రోజులుగా వైభవంగా జరిగిన ఉత్సవాలు బుధవారం ముగిశాయి. ముగింపు ఉత్సవాల్లో కొత్వాల తోపాటు, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పాల్గొన్నారు. కొడి పీరీల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... అన్ని కులాల, మతాల సారాంశం సోదర, స్నేహభావమేనని అన్నారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 47 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాసుమల్ల సుందర్ రావు, సయ్యద్ కరీం, షేక్ నిజాముద్దీన్, షేక్ యాకుబ్, షేక్ అజ్మత్ అలీ, నసీర్, గుంపావళి, జాకీర్, ఖాసీం అలీ, యాకుబ్ అలీ, బషీర్, సాజిద్, రంజాన్ అలీ, యాసిన్, షేక్ పాషా, బల్లు, సోను, జమీర్, సమీర్, చోటు, షాహిన్, సమీర్ హుస్సేన్, షహనుద్దీన్, షకీల్, చిన్న పండు, బొందిల బాలాజీ, యాటా నాని, బాబి, బొందిల రాంబాబు, యాదయ్య, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా కల్లేపల్లి

### - కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేశా: చంద్ర శేఖర్ రావు



కొత్తగూడెం టౌన్, జూలై 9 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం కొత్తగూడెం టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కల్లేపల్లి చంద్ర శేఖర్ రావు నియామకం జరిగింది నిన్న భద్రాద్రి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల రమేష్ బుధవారం రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో కల్లేపల్లి చంద్ర శేఖర్ రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన పార్టీ అధికారంలో లేనప్పుడు ఆ నాడు అధికారంలో ఉన్న బి.ఆర్.యస్ పార్టీ నా మీద అనేక కేసులు పెట్టింది అయిన కానీ అదర లేదు బెదర లేదు కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ నీ నమ్ముకొని ముందుకు వెళ్లను,కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యక్రమములో పాల్గొన్న,సభ్యత్వ నమోదు కార్యక్రమము లో టౌన్ నందు అయిదు వేల సభ్యత్వాలు నమోదు చేయించాను,అనేక బంద్ లు, రాస్తా రోకో లో పాల్గొన్నాను కాంగ్రెస్ పార్టీ అంటే నాకు అభిమానం ఇష్టం నిను పడ్డ కష్టానికి నా మీద నమ్మకంతో నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమముగా నిర్వర్తించి టౌన్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నామీద నమ్మకంతో ఈ బాధ్యతను ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్ కి నా ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.

# "కరెంటోళ్ల" అత్యుత్సాహం...

- రైతు అనుమతి లేకుండానే ట్రాన్స్‌ఫార్మర్..
- పట్టా భూమిలో అక్రమ ట్రాన్స్‌ఫార్మర్.. 17 రోజులుగా ఏఈ కాలయాపన
- ఫిర్యాదు చేసినా ఫలితం లేదు..
- విద్యుత్ అధికారుల తీరుపై రైతు ఆగ్రహం

చుంచుపల్లి, జూలై 9 (ప్రభాతవార్త):

నోటీసు లేదు.. అనుమతి లేదు.. ఫిర్యాదు చేసినా చర్యలు లేవు.. అధికారుల మాటలు తప్ప పనులు శూన్యమని బాధిత రైతు రాములు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... దేశానికీ వెన్నుముక అని చెప్పే రైతుని కరెంటోళ్ల ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అసలు రైతే అనుమతి లేకుండానే ఏకంగా ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసిన వైనం తో రైతులు అధికారుల తీరును ఎండగడుతున్నారు. రైతు అనుమతి లేకుండా పట్టా భూమిలో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి, ఫిర్యాదు చేసిన తర్వాత కూడా వారాల తరబడి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్న విద్యుత్ శాఖ అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎన్.కె. నగర్ సమీపంలోని బాధావత్ తండాకు చెందిన రైతు బాధావత్ రాములు తన పట్టా భూమిలో అక్రమంగా ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.



తన పొలంలో విద్యుత్ అధికారులు అక్రమంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ వద్ద బాధిత రైతు బాదావత్ రాములు..

- నా అనుమతి లేకుండానే ఏర్పాటు చేసారు...

"ఇది నా పట్టా భూమి. నా అనుమతి లేకుండా ట్రాన్స్ ఫార్మర్ ఎలా వేస్తారు? దీనివల్ల వ్యవసాయ పనులకు ఆటంకం ఏర్పడుతోంది. నా ఆస్తి హక్కును ఉల్లంఘించారు" అని రాములు వాపోయారు. పట్టాదారు పాస్‌బుక్, 1 బీ, అడంగల్ వంటి భూ రికార్డులతో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ భూమిలో విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేసే సందర్భంలో చట్టబద్ధమైన నిబంధనలు పాటించాల్సి ఉండగా, వాటిని విస్మరించి వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రైతుల సమస్యల పరిష్కారంలో విద్యుత్ శాఖ అధికారులు చూపుతున్న నిర్లక్ష్యం ఆందోళన కలిగిస్తోందని అభిప్రాయపడుతున్నారు. 15 రోజుల్లో ట్రాన్స్ ఫార్మర్ తొలగించకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని, రైతు సంఘాలు, ఆధ్వర్యంలో డీఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రాములు హెచ్చరించారు. జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని రైతుకు న్యాయం చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

- ఫిర్యాదు చేసినా ఫలితం లేదు..
- విద్యుత్ అధికారుల తీరుపై రైతు ఆగ్రహం

జూన్ 23న చుంచుపల్లి ఏఈ కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ, 17 రోజులుగా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. "వస్తాం... తీస్తాం... పై అధికారులు వస్తున్నారు..." అంటూ హామీలు ఇవ్వడం తప్ప క్షేత్రస్థాయిలో ఒక్క చర్య కూడా తీసుకోలేదని ఆరోపించారు. ఇదే రైతు పొలంలో గతంలో అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయగా, ఫిర్యాదు చేసిన వెంటనే అధికారులు వచ్చి వాటిని తొలగించిన విషయాన్ని రాములు గుర్తు చేశారు. అయితే ఇప్పుడు అదే భూమిలో మళ్లీ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గత నెల 23న సంబంధిత అధికారి స్వయంగా ఫిర్యాదు స్వీకరించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చినా, ఇప్పటికీ అమలు కాలేదన్నారు.



విద్యుత్ అధికారులకు గత నెలలో ఫిర్యాదు చేస్తున్న రైతు(ఫైల్ ఫోటో)



విద్యుత్ అధికారికి ఇచ్చిన ఫిర్యాదు కాపీ

# మీసేవ కేంద్రాల్లో సదరం, ఎన్ఎఫ్‌బీఎస్, యూరియా బుకింగ్ సేవలు

- సమర్థవంతంగా అమలు చేయాలి: అదనపు కలెక్టర్ వేణుగోపాల్

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 9 (ప్రభాతవార్త):

మీసేవ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలకు సులభంగా, వేగవంతంగా, పారదర్శకంగా అందించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. గురువారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని మీసేవ వీఎల్ఈలకు సదరం (యూడీఐడీ), నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ (ఎన్ఎఫ్‌బీఎస్), మీసేవ ద్వారా యూరియా బుకింగ్ సేవల అమలుపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సదరం, ఎన్ఎఫ్‌బీఎస్ సేవలకు సంబంధించిన దరఖాస్తులను నిబంధనల మేరకు నమోదు చేసి అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో సేవలు అందేలా చూడాలని సూచించారు. దరఖాస్తుల నమోదు సమయంలో అవసరమైన ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. రైతులకు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన యూరియా బుకింగ్ సేవపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, మీసేవ కేంద్రాలకు వచ్చే ప్రతి అర్హులైన రైతుకు ఈ సేవను అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన సేవా రుసుములు మాత్రమే వసూలు చేయాలని, అదనపు రుసుములు వసూలు చేయకుండా ప్రజలకు మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని వీఎల్ఈలకు సూచించారు. ఈ సందర్భంగా ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వర రావు సదరం, ఎన్ఎఫ్‌బీఎస్, యూరియా బుకింగ్ సేవల అమలు విధానంపై సవివరంగా శిక్షణ ఇచ్చారు. యూరియా బుకింగ్ యాప్ అందుబాటులో లేని రైతులు కూడా మీసేవ కేంద్రాల ద్వారా బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. రైతులు పీపీబీ నంబర్ లేదా ఆధార్ నెంబర్ ఆధారంగా మీసేవ కేంద్రంలో యూరియా బుకింగ్ నమోదు



చేసుకోవచ్చని వివరించారు. రైతు యాక్టివ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ధ్రువీకరణ అనంతరం వెంటనే బుకింగ్ ఐడీ రూపొందుతుందని, ఆ బుకింగ్ ఐడీ 48 గంటలపాటు చెల్లుబాటులో ఉంటుందని తెలిపారు. మీసేవ ద్వారా యూరియా బుకింగ్‌కు ప్రభుత్వం రూ.10 సేవా రుసుము మాత్రమే నిర్ణయించినట్లు పేర్కొన్నారు. యాప్ లేదా మీసేవ కేంద్రాల ద్వారా నమోదు చేసిన బుకింగ్‌లనే అధికారికంగా పరిగణిస్తారని తెలిపారు. బుకింగ్‌కు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత మండల వ్యవసాయ అధికారి లేదా సమీప మీసేవ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం నర్సయ్య , ఏపీఎం నాగేశ్వరరావు , టీజీటీఎస్ జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి, టీఎస్ఆన్‌లైన్ జిల్లా మేనేజర్ రాకేష్, జిల్లాలోని మీసేవ కేంద్రాల వీఎల్ఈలు పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# శివాలయం ప్రధాన పూజారికి డాక్టరేట్

కొత్తగూడెం టౌన్, జూలై 9 (ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రగతి నగర్ శివాలయం ప్రధాన అర్చకులు ప్రముఖ శాస్త్రీయ సంగీత విద్వాంసులు మద్దిరాల ముక్తేశ్వరరావుకు అమెరికన్ యునైటెడ్ యూనివర్సిటీ పుదుచ్చేరి లోని కంభన్ కలైరంగం ఆడిటోరియంలో ఫౌండర్ మరియు డైరెక్టర్ కె. వెంకటేశం చేతులమీదుగా డాక్టరేట్ ను ప్రదానం చేశారు. నలుబది సంవత్సరాల అనుభవం కలిగి ఉండి భజన బృందాలను రెండు తెలుగు రాష్ట్రాలలో తయారుచేసి ఆధ్యాత్మికత వైపు నడిపిస్తున్నారని ప్రశంసించారు. ఈయనకు సంగీతంలో 48 గంటలు హార్మోనియం ప్రదర్శన ఇచ్చినందుకు "హార్మోనియం విద్వన్మణి" బిరుదుతో సత్కరించారు. కాకినాడలో భజన పోటీలలో అద్భుతమైన న్యాయనిర్ణేతగా వ్యవహరించినందుకు కాకినాడ కమిటీ వారు " స్వర్ణ సింహ కంకణం" బహుకరించి సత్కరించారు "సువర్ణ సింహ తలాట సన్మాన" గ్రహీతగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమెరికన్ యునైటెడ్ యూనివర్సిటీ బాధ్యులకు ముక్తేశ్వర్ రావు ధన్యవాదములు తెలిపారు. ముక్తేశ్వర్ రావు ను కొత్తగూడెం అర్చకులు, పుర ప్రముఖులు, శివ భక్తులు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మిడదొడ్డి

చుంచుపల్లి, జూలై 9 (ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మిడదొడ్డి సంపత్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మిడిదొడ్డి సంపత్ కుమార్ మాట్లాడుతూ... తనకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కవంపల్లి సత్యనారాయణ, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ్ సహాయం రఘురాం రెడ్డి, డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గద్దల రమేష్ కి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్ కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టత కోసం తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.

# లోగాని పెద్ద వెంకటేశ్వర్లు మృతికి కొత్వాల సంతాపం...

పాల్వంచ టౌన్, జూలై 9 (ప్రభాతవార్త): పాత పాల్వంచ నివాసి, రైతు



నాయకులు లోగాని పెద్ద వెంకటేశ్వర్లు (80) అనారోగ్యంతో గురువారం మరణించారు. పాత పాల్వంచ లోని ఆయన స్వగృహంలో భౌతిక కాయానికి డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, కొత్తగూడెం కార్పోరేషన్ పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుమారులు లోగాని సురేష్, లోగాని రామారావు, కుమార్తెలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను పరామర్శించి సంతాపం ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శినిలో గ్రాడ్యుయేట్ ఎక్సలెన్స్ కార్యక్రమం ప్రారంభం

**ఖమ్మం విద్యా విభాగం జూలై 9, ప్రభాతవార్త:**



ఖమ్మంలోని ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో ఐబీఎం స్కిల్స్ బిల్డ్-ఎడ్యునెట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుయేట్ లెర్నింగ్ ఎక్సలెన్స్ కార్యక్రమం విద్యార్థినుల విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ, నేటి సాంకేతిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ టెక్నాలజీలు, నూతన ఆవిష్కరణలపై అవగాహన ప్రతి విద్యార్థికి అత్యంత అవసరమని అన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకొని, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో కేవలం డిగ్రీ సరిపోదని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా ఆధారిత సాంకేతికతలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్యల పరిష్కార సామర్థ్యం, జట్టుగా పనిచేసే నైపుణ్యాలు వంటి అంశాల్లో ప్రావీణ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు, తమ కళాశాల విద్యార్థినులను భవిష్యత్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసి, నిరంతరం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, సర్టిఫికేషన్ కోర్సులు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు నిర్వహిస్తోందని అన్నారు. ఎడ్యునెట్ ఫౌండేషన్ కు చెందిన శిక్షకులు విద్యార్థినులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రస్తుత ప్రపంచంలో ఉన్న ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ , అధ్యాపకులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ మన్మోహన్ తివారి, అలాగే కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు పాల్గొన్నారు.

# యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్‌లో త్రివేణి విద్యార్థిని ప్రతిభ

**ఖమ్మం విద్యా విభాగం జూలై 9 ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల విద్యార్థిని ఎం. శ్రీలక్ష్మీ ప్రసన్న ప్రతిష్ఠాత్మక యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్లో చోటు సంపాదించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచిందని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. స్వర మధురిమ కల్చరల్స్, ఖమ్మం ఆధ్వర్యంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన "క్లాసికల్ నైట్ ఇన్ మన ఖమ్మం" కార్యక్రమంలో 125 మంది భరతనాట్యం, కూచిపూడి నర్తకులు 30 నిమిషాల పాటు నిరవధికంగా నృత్య ప్రదర్శన ఇచ్చి ప్రపంచ రికార్డు ప్రయత్నంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల విద్యార్థిని ఎం. శ్రీలక్ష్మీ ప్రసన్న అద్భుత ప్రతిభ కనబరిచి విజయవంతంగా పాల్గొనడంతో యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్ నుండి అధికారిక ప్రశంసాపత్రాన్ని అందుకోవడం సంతోషదాయకమని పేర్కొన్నారు .ఈ సందర్భంగా పాఠశాల సిఆర్‌ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ,వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న ,ముస్తఫా , క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీవిద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# బాలికలు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణించగలుగుతారు

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.డి.రామారావు**

**ఖమ్మం వైద్య విభాగం, జులై 9(ప్రభాతవార్త):**



బాలికలు ఆరోగ్యంగా ఉంటేనే విద్యాభ్యాసంలో రాణించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోగలరని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు అన్నారు. గురువారం ఖమ్మం పట్టణంలోని న్యూ బస్టాండ్ సమీపంలో ఉన్న కస్తూర్బా బాలికల విద్యాలయంలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ నెల 1307 2026న నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పాల్గొని ఆల్బెండజోల్ మాత్రను నమిలి మింగాలని సూచించారు. భోజనం అనంతరం మాత్రను తీసుకోవడం ద్వారా నులిపురుగుల సమస్యను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం, చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు ఏర్పడతాయని, ఆల్బెండజోల్ మాత్ర తీసుకోవడం ద్వారా ఈ సమస్యలను నివారించి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని వివరించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ భోజనం చేసే ముందు, మలవిసర్జన అనంతరం తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, గోళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రమైన తాగునీటిని వినియోగించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బంది దాడులతో భయభ్రాంతులు

**- ఎత్తుకెళ్లిన సామాన్లను తిరిగి ఇవ్వాలి...**

**- విలేకర్ల సమావేశంలో బాధితులు రాము పెరుమాళ్, రాము సుధ**

**ఖమ్మం జూలై 9, ప్రభాతవార్త:**




అన్ని అనుమతులున్నా....మున్సిపల్ సిబ్బంది మాత్రం తమ ఇంటిపై దాడి చేసి తినుబండారాలు తయారు చేసే సామాన్లను ఎత్తుకెళ్లారని , ఎప్పటికప్పుడు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితులు రాము పెరుమాళ్, రాము సుధ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి పక్కనున్న విలేకరితో ములాఖత్ అయి తమ సామాన్లను ఎత్తుకెళ్లారని ఆరోపించారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో గురువారం మధ్యాహ్నం జరిగిన విలేకరుల సమావేశంలో వారు తమ గోడును వెళ్లబోసుకున్నారు. చిన్న చిన్న తినుబండారాలు తయారు చేసి అమ్ముకుని బతుకుతున్న తమపై మున్సిపల్ సిబ్బంది, అధికారుల దాడులు పెరిగాయని, అన్ని అనుమతులున్నా....తమను ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. తాము తయారు చేసే వంటల వల్ల పొగ వస్తోందని, దీని వల్ల తాము ఇబ్బంది పడుతున్నామంటూ ఇంటి పక్కనున్న విలేకరి బెదిరిస్తూ దౌర్జన్యం చేశాడని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా 6 నెలలు గా పట్టించుకోలేదని తెలిపారు. ఇటీవల సదరు విలేకరి పై కేసు నమోదు అయిందన్నారు. మరుసటి రోజు మున్సిపల్ సిబ్బంది వచ్చి వంట సామాన్లను తీసుకెళ్లారని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారుల కాళ్లా వేళ్ల పడి సామాన్లను తెచ్చుకున్నామని, తినుబండారాల తయారీ, అమ్మకంతోనే తమ జీవనమని తెలిపారు. తాజాగా గురువారం మున్సిపల్ సిబ్బంది మళ్లీ వచ్చి తమ వంట సామాన్లను ఎత్తుకెళ్లారని ఆరోపించారు. విలేకరి మాటలు విని ప్రతి సారి మున్సిపల్ సిబ్బంది దాడులు చేస్తూ భయ భ్రాంతులకు గురి చేయడం దారుణమన్నారు. తాము ఇంట్లో లేకున్నా గేట్ తాళాలు పగులగొట్టి సామాన్లను ఎత్తుకెళ్లిన మున్సిపల్ సిబ్బంది పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.




# ఫర్టిలైజర్ షాప్ ప్రారంభోత్సవంలో డాక్టర్ గోంగూరా వెంకటేశ్వర్లు

**ఖమ్మం వైద్య విభాగం,జూలై 9(ప్రభాతవార్త):**



ఖమ్మం నగరంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చావా కిరణ్ ఫెర్టిలైజర్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత భారతీయ జనతా పార్టీ తెలంగాణ కార్యవర్గ సభ్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జి.వి) సేవా భారతి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ మోత్కూర్ నారాయణరావు పాల్గొని వారి కుటుంబ సభ్యులకుశాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# కామ్రేడ్ ములకలపల్లి లక్ష్మీనారాయణ మరణం కార్మిక వర్గానికి తీరని లోటు

**ఖమ్మం అర్బన్, జులై 9(ప్రభాతవార్త):** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం నగర కమిటీ సభ్యులు టి యు సి ఐ కార్మిక సంఘం ఏరియా కమిటీ కార్యదర్శి ములకలపల్లి లక్ష్మీనారాయణ గురువారం అనారోగ్యంతో అమరత్వం పొందడం చాలా బాధాకరమని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి రామయ్య ఆవుల అశోక్ అన్నారు. ఖమ్మం 8 డివిజన్ ఖానాపురం హవేలీలో కామ్రేడ్ లక్ష్మీనారాయణ ఇంటి దగ్గర పార్థీవ దేవానికి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ..కామ్రేడ్ లక్ష్మీనారాయణ చిన్ననాటి నుండి విప్లవ పార్టీలో చురుగ్గా పాల్గొన్నారు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ పార్టీ ఆధ్వర్యంలో రామ నర్సయ్య నగర్ ఎల్లన్న నగర్ విక్రమ్ నగర్ లో పోడు భూముల పోరాటంలో భాగస్వామ్యమై పేదల పక్షన నిలబడి పోరాడిన వ్యక్తి లక్ష్మీనారాయణ ఖమ్మం పట్టణంలోని కార్మిక వర్గానికి నాయకత్వం వాయిస్తూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం నిర్వహిస్తున్నటువంటి కామ్రేడ్ లక్ష్మీనారాయణ చనిపోవడం సిపి ఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీకి కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టము అయినప్పటికీ మనిషి పుట్టడం గిట్టడం అనేది పకృతిలో భాగము లక్ష్మీ నారాయణ చేసినటువంటి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయం కోసం లక్ష్యం కోసం కార్మికులు పార్టీ శ్రేణులు పనిచేయాలని వారి పిలిపించడం జరిగింది. ఈ నివాళులర్పించే కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ పార్టీ నగర కార్యదర్శి శోభ టియుసిఐ ఖమ్మం ఏరియా కమిటీ కార్యదర్శి కె శ్రీనివాస్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం టౌన్ కార్యదర్శి లెనిన్ కొమరయ్య అయితేనబోయిన వెంకన్న ఇమ్మడి వెంకటేశ్వర్లు ఇమ్మడి చైతన్య పి వై ఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శి జె భరత్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఎడ్లపల్లి ఉపేందర్ మరియు రాచబంటి రవి బొమ్మ కంటి రమేష్ జలగం రాంబాబు నాచపోయిన శ్రీను పాల్గొన్నారు.



# సర్(ఎస్ఐఆర్)లో... సవాలక్ష అనుమానాలు..!

**- గడువు సమీపిస్తోంది.. గండం గట్టెక్కుతుందా...!**

**- సర్ కు ఓటు భద్రమవుతుందా..బలవుతుందా**

**- ఇంకా కొంతమంది ఓటర్ల దరి చేరని ఫారములు**

**- అవగాహన కల్పించకుండా ఆచరణ ఎలా సాధ్యం..?**

**- ఎన్యుమరేషన్ ఫారములు నింపేది ఎవరు...?**

**- నిరక్షరాస్యుల్లో నిస్పృహా వాతావరణం**

అశ్వాపురం,ప్రభాతవార్త, జూలై 09:



భారత ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా పారదర్శకత కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్,ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ లో గందరగోళం ప్రజల్లో ఏర్పడుతుంది. ఓటర్లకు బిఎల్వోలు ఇచ్చిన ఎమ్యునరేషన్ ఫారములు ఎలా నింపాలో ఓటర్లలో సవాలక్ష ప్రశ్నలు,అనుమానాలు రేకెత్తి గందరగోళం నెలకొంది.ఏజెన్సీ గ్రామాల్లో,రూరల్ ఏరియాల్లో ఇంకా కొంతమందికి అసలు ఈ పత్రములు ఏమిటి,మాకు ఎందుకు ఇచ్చారు అనే సంగతే ఇంకా తెలవదు. ప్రభుత్వాలు ఏదైనా కార్యక్రమం మొదలుపెట్టేముందు ప్రజల వద్దకు క్షేత్రస్థాయిలో ఆ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరములు అందించాల్సిన అవసరం ఉంది.ప్రజలకు ఓటర్లకు ఈ ప్రక్రియ పై అవగాహన కల్పించటంలో అధికారులు చూపిన నిరక్ష ్యం ఓటర్లను గందరగోళంలో పడేసింది.ముఖ్యంగా 2002 తరువాత ఓటు హక్కును పొందిన ఓటర్లు ఏ విధంగా ఎన్యూమరేషన్ ఫారములు నింపాలనే సందిగ్ధంలో ఉన్నారు. 2002 తర్వాత వివాహం అయిన మహిళా ఓటర్ల పరిస్థితి ఇంకోలా ఉంది. 2002లో పేరు పుట్టింటికి సంబంధించిన ఇంటి పేరుగా నమోదు అవుతుంది,2026 లో అత్తింటి పేరుతో ఉన్న ఇంటి పేరును నమోదు చేసిన సందర్భంలో తన ఓటు ఉంటుందా పోతుందా అనే డైలాగ్ లో పడిపోయారు.ఏది ఏమైనా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు సంబంధించిన వివరములు ప్రజల్లో ఓటర్లలో లోతుగా వెళ్లలేదని,ఆ విధంగా అధికారులు, ప్రభుత్వం వ్యవహరించలేదని విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఇంకా కొంతమంది ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారంలను అందించడంలో కూడా లోపం ఏర్పడింది.



**- ఫారమును నింపేదెవరు..?**

**- ఓటును కాపాడేదెవరు...?**

ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ లో బిఎల్వోలు తమకు అందిన ఎన్యుమరేషన్ ఫారంలను అందుబాటులో ఉన్న ఓటర్లకు అందించారు.కానీ వాటిని నింపేదెవరు అనే సమస్య కొన్ని పోలింగ్ బూత్ లలో



ఏర్పడుతుంది.అధికారులు నిరక్షరాస్యులైన ఓటర్లకి, అలాగే వయోవృద్ధులకు సంబంధించిన ఓటర్లకి బాసటగా ఉంటారా, ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేస్తుందా అనే ప్రశ్న ప్రజల్లో రేకెత్తుతుంది. బిఎల్ఓ లతోపాటు ప్రభుత్వం రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులకు బిఎల్ఎలుగా అవకాశం కల్పించారు. ఈ మేరకు అని రాజకీయ పార్టీలు తమ కార్యకర్తలను నాయకులను బిఎల్ఎలుగా బూత్ లలో నియమించుకున్నాయి. ఎన్నికల ఎప్పుడు హడావుడిగా ఓట్ల కోసం ఒకటికి నాలుగు సార్లు తిరిగే నాయకులు ఈరోజు వారి ఓటు హక్కును కాపాడే పరిస్థితుల్లో ఉన్నారా అనేది కూడా ప్రశ్నార్థకం. కొన్ని కొన్ని గ్రామపంచాయతీలో పోలింగ్ బూత్ లలో మాత్రమే బిఎల్ఎ ఓటర్లకు అందుబాటులో ఉంటూ ఓట్లు కోల్పోకుండా జాగ్రత్త పడుతున్నారు. ఇందులో కొసమెరుపు ఏమిటంటే కొన్ని కొన్ని రాజకీయ పార్టీలకు సంబంధించి నియమించుకున్న బిఎల్ఎ లు నిరక్షరాస్యులుగా ఉండటం కూడా గమనార్హం. ఆరోజు హడావుడిగా నాయకులు ఇమ్మంటే పేర్లు ఇచ్చాం కానీ అక్షరాస్యత ఉండాలని విషయం మాకేం తెలుసు అని నాలిక్కరుచుంటున్నారు.

**- గడువు సమీపిస్తోంది గండం గట్టెక్కుతుందా ..!**

జులై 15 వ తేదీ వరకు బిఎల్ఓ లు ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారంల డిజిటైజేషన్ లోగా పూర్తిచేయాలని ఆదేశాలు జారీ అయినట్లు సమాచారం.ఇదే కనుక జరిగితే ప్రతి బిఎల్ఓ తమ పరిధిలో ఉన్న ఎన్యూమరేషన్ ఫారములను ఓటర్ల దగ్గరనుండి సేకరించి వీలైనంత త్వరగా డిజిటైజేషన్ పూర్తి చేయాలి.ఈ ప్రక్రియ తో ఇంత తక్కువ సమయంలో ఇది సాధ్యపడేదేనా అనే ప్రశ్న కూడా బిఎల్ఓ లలో బిఎల్ఎ లలో రేకెత్తుతుంది.

**- బిఎల్ఓలకూ తప్పని తిప్పలు**

సర్ ప్రక్రియలో బిఎల్ఓ లు కూడా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఆయాలు లేని అంగన్వాడి టీచర్ల పరిస్థితి పూర్తిగా విభిన్నం.ఇటు సెంటర్లోని పిల్లలను సంరక్షి స్తూ, మరోపక్క బిఎల్ఓ గా నిధులు నిర్వర్తించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పైగా అధికారుల ఒత్తిడి సమయానికి పూర్తి చేయాలనే నిబంధనలతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.ఇదే క్రమంలో గ్రామం నుండి బ్రతుకుతెరువు కోసం,వ్యాపార రీత్యా బయటకు వెళ్లిన ఓటర్లను రప్పించడం, వారికి ఎన్యుమరేషన్ ప్రారంభం అందించడం అనేది కూడా చాలా కష్టంగా మారింది.

**- సర్ గడువు పొడిగించాలి:**

**- సిపిఐ జిల్లా నాయకులు కమటం వెంకటేశ్వరరావు**

సర్ ప్రక్రియలో గ్రామీణ ప్రాంతంలోని ఓటర్లలో కొంత గందరగోళం నెలకొని ఉందని, ఇంకా కొంతమందికి ఈ ప్రక్రియకు సంబంధించిన ఫారం లు కూడా అందాల్సి ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు కూడా ఊపందుకున్నాయని, ఈ క్రమంలో ఖాళీ సమయంలో తప్ప ఓటర్లు ఈ ప్రక్రియ పై దృష్టి సారించలేని స్థితిలో ఉన్నారని, కాబట్టి ఎన్నికల సంఘం ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆగస్టు 30 వరకు సర్ గడువును పెంచాలని కమటం వెంకటేశ్వరరావు కోరారు.

## అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ ఐటీఐ విద్యార్థి ప్రతిభకు అభినందనలు**

**- మణుగూరులో రోడ్డు పనులకు**

**భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 09:



అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి గ్రామం లో, ప్రతి కాలనీలో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలంలోని ముత్యాలమ్మ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ ఐటీఐ కళాశాల సమీపంలో రూ.6 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని అన్నారు. ప్రతి గ్రామంలో దశలవారీగా రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు కల్పిస్తామని, ఈ సీసీ రోడ్డుతో స్థానికులకు వర్షాకాలంలో బురద సమస్య తప్పుతుందని పేర్కొన్నారు. పనులను నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మణుగూరు ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీ (అడ్వాన్సడ్ టెక్నాలజీ సెంటర్ ) మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సు ద్వితీయ సంవత్సరం విద్యార్థి పి. పార్థసారథి స్వయంగా రూపొందించిన పర్యావరణ హిత (ఎకో ఫ్రెండ్లీ) ఎలక్ట్రిక్ వాహనాన్ని పరిశీలించి, విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. యువత నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం ఏటీసీలను ఏర్పాటు చేసిందని, శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మెరుగైన ఉపాధి కల్పించేలా కృషి చేయాలని ఐటీఐ ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పిరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు కురం రవి, ఐటీడీఏ ఏఈ ఐ వీఎన్ ప్రసాద్, ఐటీఐ ప్రిన్సిపాల్ ఓ. సారంగపాణి, మాస్టర్ ట్రైనర్ పూర్ణచందర్ రావు, ఎలక్ట్రిక్ వెహికల్ కోర్స్ ఇన్‌చార్జి బి. అశోక్ కుమార్, మాయ్యా శ్రీనివాసరావు, ఐఎన్టీయూసీ నాయకులు అబ్దుల్ రవూఫ్, గణేష్ రెడ్డి, తరుణ్ రెడ్డి, సుబ్బా రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.




## అదనపు బీఎల్వోలను నియమించాలి

**- మణుగూరు బీఆర్ఎస్ నాయకుల డిమాండ్**

మణుగూరు,ప్రభాతవార్త, జూలై 09:




ప్రతి పోలింగ్ బూత్‌లో అదనంగా బూత్ లెవెల్ ఆఫీసర్స్ (బీఎల్వో)లను నియమించి, ఎస్ఐఆర్ (ఎస్ఐ ఆర్) కార్యక్రమం సక్రమంగా జరిగేలా చూడాలని బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ మాజీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష ్మణ్ అన్నారు. గురువారం మణుగూరులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఒక్కొక్క బూత్‌లో 1000 నుండి 1200 వరకు ఓటర్లు ఉన్నారని, ఒకే బీఎల్వోకు ఎస్ఐఆర్ ఫామ్స్ పంపిణీ చేయడానికే 15 నుండి 20 రోజులు పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మండలంలో ఎస్ఐఆర్ ప్రక్రియ చాలా మందకొడిగా సాగుతోందని, 50 శాతం మందికి ఈ ప్రక్రియపై ఇంకా అయోమయమే నెలకొందని అన్నారు. ప్రతి బూత్‌కు అదనంగా మరో ఇద్దరు బీఎల్వోలను నియమిస్తే ఫామ్స్ పంపిణీ సులువవుతుందని, వాటిని పకడ్బందీగా ఆన్‌లైన్ చేసి ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించవచ్చని సూచించారు. ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముత్యం బాబు, ఆడపా అప్పారావు, మోలానా, ముద్దంగుల కృష్ణ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- సింగరేణి అధికారుల దీక్షల శిబిరాన్ని**

**సందర్శించిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 9:

కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (దిలీవీతి) మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో సింగరేణి అధికారుల సమస్యల పరిష్కారం కోసం స్థానిక జీఎం కార్యాలయం వద్ద జరుగుతున్న 11వ రోజు రిలే నిరాహార దీక్షలకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం సంఘీభావం ప్రకటించారు. జీతాల అప్‌గ్రేడేషన్, పీఆర్పీ చెల్లింపులు, ప్రమోషన్ పాలసీ వంటి డిమాండ్లను అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం మణుగూరు ఏరియా ఐఎన్టీయూసీ మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**- పినపాక ఎమ్మెల్యేపాయంకు ఘన సన్మానం**

తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్‌గా నియమితులైన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు ఏరియా జీఎం, ఏజీ ఎం (పర్సనల్) అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో ఘనంగా సన్మానించారు. గిరిజనుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ, కాంగ్రెస్ నాయకులు, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందు ఏరియా ఆసుపత్రిలో పెరుగుతున్న ప్రసవాలు

**- జూలై తొలి వారంలో 20 ప్రసవాలు, 14 కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు**



**ఇల్లందు, జూలై 9, ప్రభాతవార్త:**

ఇల్లందు ఏరియా ఆసుపత్రిలో ప్రసూతి సేవలు మెరుగుపడుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ అంకిత్ ఆధ్వర్యంలో, డీసీహెచ్ఎస్ రవిబాబు చర్యలతో నియమితులైన గైనకాలజిస్టులు డాక్టర్ సింధు, డాక్టర్ ప్రియాంక విధుల్లో చేరిన తర్వాత ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది అని సూపరిండెంట్ డాక్టర్ హర్షవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 జూలై నెల తొలి వారంలోనే ఆసుపత్రిలో 20 ప్రసవాలు, 14 కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. అలాగే జూలై 8న ఒక్కరోజే ఆరు ప్రసవాలు జరిగాయి. వాటిలో మూడు సాధారణ ప్రసవాలు కాగా, మరో మూడు సిజేరియన్ శస్త్రచికిత్సల ద్వారా నిర్వహించారు. ప్రసూతి సేవల మెరుగుదలలో గైనకాలజిస్టులు, హెడ్ నర్సులు, నర్సింగ్ ఆఫీసర్లు, ఇతర వైద్య సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది సమన్వయంతో సేవలందిస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఆసుపత్రిపై విశ్వాసం ఉంచి వైద్య సేవలు పొందుతున్న ఇల్లందు ప్రజలకు వైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

## ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## తెలంగాణ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే తల్లి కూతుర్ల మృతి

**- చాట్ల వనజ కుటుంబ సభ్యులను పరామర్శించిన టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



**గుండాల, జూలై 9 ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో కనీస వైద్య సదుపాయాలు కల్పించకపోవడంతో మండల పరిధిలోని శంభుని గూడెం గ్రామానికి చెందిన చాట్ల వనజ, ఆమె కూతురు మరణించారని, ఇది ముమ్మాటికి తెలంగాణ ప్రభుత్వ నిర్లక్ష ్యమేనని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. గురువారం మండల పరిధిలోని శంభునిగూడెం గ్రామాన్ని సందర్శించి చాట్ల వనజ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంఘటనతో తెలంగాణ ప్రభుత్వ పనితీరు తేటతెల్లమైందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన ఈ సంఘటన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దాఖలాలు లేవని, కనీసం ఆ కుటుంబానికి ఓదార్పు కూడా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన పై బాధ్యులపై నామమాత్రపు విచారణ చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. తక్షణమే తెలంగాణ ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకొని ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, సంఘటనకు సంబంధించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబానికి తమ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం నిర్వహిస్తామని అన్నారు. గ్రామంలో అటవీ శాఖ అధికారులు బలవంతంగా లాక్కున్న పోడు భూముల బాధితులతో మాట్లాడారు. తక్షణమే అటవీశాఖ అధికారులు పోడు భూములపై దాడులను ఆపాలని వారు సాగు చేసుకుంటున్న భూములకు ప్రభుత్వం పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం గుండాల మండల కేంద్రానికి చేరుకొని అమరవీరుల స్థూపం వద్ద జయశంకర్ సార్ తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వాసం రామకృష్ణ, వీరన్న, గణేష్ పాల్గొన్నారు.

## అందరూ మెచ్చే "కిడ్స్ వరల్డ్": ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు, జూలై 9, ప్రభాతవార్త:**



ఇల్లందు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో నూతనంగా ప్రారంభమైన "కిడ్స్ వరల్డ్" ప్రజలందరి ఆదరణతో విరాజిల్లాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. కాంగ్రెస్ నాయకుడు పాలడుగు రాజశేఖర్ ఏర్పాటు నూతన చిన్న పిల్లల వస్త్ర దుకాణాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టిన ప్రాంతంలో ప్రజలందరికీ నచ్చే విధంగా అందుబాటు ధరలలో డ్రెస్సులను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. వస్త్ర వ్యాపార రంగంలో రాజశేఖర్ మరింత అభివృద్ధిని సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, కమల్ కోరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా మంద

**బాబుజూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 9:**



కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా జూలూరుపాడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంద బాబు నియమితులయ్యారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల రమేష్ నుంచి గురువారం ఆయన నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా మంద బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో ఏళ్లుగా అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా పార్టీకి ఏనాడు దూరం కాలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని వేల సభ్యత్వాల నమోదు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు. నామీద నమ్మకంతో మండల ఎస్సీ సెల్ అధ్యక్ష బాధ్యతలను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా ప్రముఖులతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు ఆశీర్వాద సభకు రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలి

**- మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 9:**

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురంలో నేడు 10వ తేదీన జరుగనున్న రైతు ఆశీర్వాద సభకు మండలంలోని రైతులు ప్రజలు, అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి కోరారు. ఈ మేరకు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎండిఓ తాళ్లూరి రవి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి రైతులకు సౌకర్యవంతంగా సభకు చేరుకునేందుకు ఒక్కో గ్రామానికి ఒక బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా నిర్వహిస్తున్న ఆశీర్వాద సభకు మండలంలోని రైతులు, ప్రజలు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సన్నాహక సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి దీపక్ ఆనంద్, ఐకేపీ ఏపీఎం రామకృష్ణ, సీసీలు మధు, రామారావు, నాగేశ్వరరావు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయండి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 9:**



ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నేడు చేపట్టనున్న కేజీ నుండి పీజీ వరకు విద్యా సంస్థల రాష్ట్ర వ్యాప్త బంద్ ను విజయవంతం చేయాలని సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ పిలుపునిచ్చారు. మండలంలో విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేల కస్టర్ గా తగ్గిస్తామన్న నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల కాకపోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్ లు ఇవ్వకుండా యాజమాన్యాలు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలనే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అనిల్ కుమార్, బాలాజీ, అనిల్, సాయి, తేజ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ లా దోపిడిపై కనీస పరివేక్షణ కరువు?

**- వేలకు వేలు ఫీజులు పుస్తకాల్లో చిత్తవుతున్న తల్లిదండ్రులు..**

**- ఇప్పటికైనా స్కూళ్లను పర్యవేక్షించి చర్యలు చేపట్టాలని తల్లిదండ్రుల వేడుకోలు**

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

విద్యను వ్యాపారంగా చేసి మధ్యతరగతి తల్లిదండ్రుల నుండి ఇష్టానుసారంగా ఫీజులు పుస్తకాలు పేరుతో దోపిడీ చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లను సంబంధిత అధికారులు పర్యవేక్షి ంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు మొత్తుకుంటున్న నిమ్మకు నీరెత్తనట్టుగా వ్యవహరిస్తున్న టేకులపల్లి విద్యాశాఖ అధికారులు కనీసం స్కూల్లలో ఎల్కేజీ నుండే వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న ఆ దోపిడీని అరికట్టే నాధుడే లేడు ఇప్పటికైనా స్పందించి విద్యాశాఖ అధికారులు స్థానిక ఎంఈఓ ఈ అధిక ఫీజులు పుస్తకాలపై నిలువు దోపిడీ చేస్తున్న ప్రవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకొని ఆ విద్యాలయమును బ్యాన్ చేయాలని తల్లిదండ్రులు వాపోతున్నారు వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న కనీసం ఆటస్థలం గాని ఇతర నిబంధనలు పాటించకుండా వారి ఇష్టానుసారంగా స్కూళ్లను నడిపిస్తున్న ఈ అధికారుల పర్యవేక్షణ కరువు కావడంతో వారికి హద్దు అదుపు లేకుండా పోతుంది కనీసం ఇప్పటికైనా పర్యవేక్షి ంచి తల్లితండ్రులను అధిక ఫీజుల నుండి రక్షి ంచాలని వారు వాపోతున్నారు.

# న్యాయవాది పై అక్రమ కేసు విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**సివిల్ వాదాల్లో పోలీసులు జోక్యం తగదు**

**హై కోర్ట్ ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయన్న లాయర్లు**

**న్యాయం జరగకపోతే, సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు**

మానవ హక్కుల కమిషన్ ఫిర్యాదు

**దమ్మపేట రూరల్ జూలై 9 ప్రభాతవార్త**



:స్థానిక లాయర్ గోళ్ళ కృష్ణ భవాని యాదవ్ పై దమ్మపేట పోలీసులు అక్రమ కేసు నమోదు చేయడంపై దమ్మపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. గురువారం దమ్మపేట సివిల్ జడ్జ్ కం జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు వద్ద న్యాయవాదులు మీడియా సమావేశం లో మాట్లాడుతూ మండల పరిధిలోని నల్లకుంట గ్రామ రెవెన్యూ మోజ లోని 273/1 సర్వే నెంబర్ సివిల్ పంచాయతీలో పోలీసులు అనవసరంగా తల దూర్చటమే కాకుండా స్థానిక లాయర్ గోళ్ళ భవాని కృష్ణ యాదవ్ పై అక్రమంగా కేసు నమోదు చేయడాన్ని దమ్మపేట బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. పోలీసుల తీరుకు నిరసనగా గురు, శుక్రవారాల్లో విధులు బహిష్కరించారు. సాధారణంగా న్యాయవాదులపై ఏదైనా సివిల్ వివాదం ఉన్న కేసు వచ్చినప్పుడు ముందస్తుగా చట్ట ప్రకారం పోలీసులు సమాచారం తెలియజేయలన్నారు. కానీ అందుకు విరుద్ధంగా దమ్మపేట పోలీసులు నిబంధనలను తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన స్థలంలో ఏదైనా గొడవ జరిగితే అక్కడ ఉన్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం పోలీసుల విధి అన్నారు. కానీ అక్కడ ఎలాంటి గొడవలు జరగకుండానే కేవలం కొందరు ఫిర్యాదు ఆధారంగా కనీసం విచారణ చేపట్టకుండా స్థానిక న్యాయవాది గోళ్ళ భవాని కృష్ణ యాదవ్ పై ఉద్దేశ్య పూర్వకంగా కేసు బనాయించి వేధించడం సరికాదన్నారు. న్యాయవాది భవానిపై పెట్టిన అక్రమ కేసును దమ్మపేట బార్ అసోసియేషన్ సభ్యులంతా ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పోలీసుల తీరుకు నిరసనగా రెండు రోజులపాటు విధులు బహిష్కరిస్తున్నట్టు తెలిపారు. పోలీసులు తక్షణమే స్పందించి న్యాయవాది గోళ్ళ భవాని యాదవ్ పై బనాయించిన కేసును చార్జిషీట్ వేయకముందే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దమ్మపేట పోలీసుల తీరుపై పోలీసు ఉన్నతాధికారులను కలుస్తామని, హైకోర్టు, సుప్రీంకోర్టు లలో పిటిషన్లు దాఖలు చేస్తామని, అలాగే మానవ హక్కుల కమిషన్ కి కూడా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో దమ్మ పేట అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళి మోహన్, జనరల్ సెక్రెటరీ లక్కినేని నరేంద్రబాబు, ఉపాధ్యక్షుడు ముప్పడి, సీనియర్ న్యాయవాదులు శ్యామ్ సుధాకర్, ఉడతనేని శ్రీనివాసరావు, మారం సతీష్ కుమార్, కాలం సంధ్యారాణి, తామ బాలరాజు, నల్లపు ఉదయ్ కుమార్, గద్దల అప్పారావు, తదితరు న్యాయవాదులు పాల్గొన్నారు.




## ఉచిత కంటి వైద్య శిబిరం

**దమ్మపేట రూరల్ జూలై 9 ప్రభాతవార్త**



:దమ్మపేట విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం శరత్ మాక్సి విజన్ ఖమ్మం బ్రాంచ్ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవన్లో నిర్వహించిన శిబిరంలో 55 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. విక్రమ సింగ్ టీం కంటి రక్షణకు తగు సూచనలను సలహాలను ఇచ్చారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆర్.అజయ్ కుమార్, ఎస్ .సాంబయ్య, మోషే, అంజయ్య,విశ్రాంత ఉద్యోగులు, మాక్సి జన్ సిబ్బంది ఎ పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న తాటి

**దమ్మపేట రూరల్ జూలై 9 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని చలమప్ప గూడెం గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ పశ్చిమాభిముఖ కోదండ రామాలయం, బొడ్రాయి ప్రతిష్ట మహోత్స వంలో అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు తాటి వెంకటేశ్వర్లను శాలువా తో సత్కరించారు. ఆలయ అభివృద్ధికి రూ:10,000/విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కోదండ రామాలయ ప్రతిష్ఠ వేడుక

**దమ్మపేట, జూలై 9 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చలమప్పగూడెం గ్రామంలో గురువారం శ్రీ కోదండ రామాలయ, బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకలు ఘనంగా జరిగాయి. పురోహితుల ఆధ్వర్యంలో భక్తజనసందోహం మధ్య ప్రతిష్ఠా వేడుకలు అంగరంగా వైభవంగా వేదమంత్రోక్షారణల మధ్య నిర్వహించారు. కాగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, బిఆరఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు ప్రతిష్ఠ మహోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ మెచ్చాను శాలువాతో సత్కరించింది. ఈక్రమంలో పలువురు ఆలయంలో దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## తుమ్మలను కలిసిన మాజీ ఎమ్మెల్యే తాటి

**దమ్మపేట, జూలై 9 ప్రభాతవార్త:**



పెద్దవాగు ప్రాజెక్టుకు గండి పడడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయకట్టు రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే, బీఆరఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తాటి వెంకటేశ్వర్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. గురువారం గండుగులపల్లి గ్రామంలోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ.. పెద్దవాగు ప్రాజెక్ట్ దెబ్బతినడంతో ఆయకట్టు రైతులు వరుసగా మూడు పంట సీజన్లుగా తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులతో తుమ్మల నాగేశ్వరరావు చర్చించి పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తు పనులను అత్యవసరంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పెద్దవాగు ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులతో కలిసి త్వరలోనే ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడును కలిసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సాగునీటి ఇబ్బందులను నేరుగా వివరించనున్నట్లు తాటి వెంకటేశ్వర్లు తెలిపారు.

## .రైతు ఎగ్జిబిషన్‌కు మల్లవరం రైతులు..



**తల్లాడ జులై 9 :ప్రభాతవార్త**

చింతకాని మండలంలో గురువారం నిర్వహించిన రైతుల ఎగ్జిబిషన్కు గురువారం ఉదయం మల్లారం రైతులు బస్సులో తరలి వెళ్లారు ఈ సందర్భంగా సర్పంచ్ కటి కిరణ్ జెండా ఊపి ప్రారంభించగా కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్ ఏ ఈ ఓ ఎస్ కే హసీనా బేగం మాజీ సర్పంచ్ మేడి సీతారాములు మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు ఎర్రి కృష్ణారావు పూనాటి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## చీకటిలో మగ్గుతున్న తండావాసులకు విద్యుత్ వెలుగులు

**వైరా టౌన్ జూలై 9 (ప్రభాతవార్త)**

వైరా మున్సిపాలిటీ 14వ వార్డులోని తండా వాసులు గత కొంతకాలంగా విద్యుత్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న 14వ వార్డు కౌన్సిలర్ ధీరావత్ వెంకటేశ్వర్లు వెంటనే స్పందించి వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కు వివరించగా, వైరా విద్యుత్ శాఖ ఏఈ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టి తండాలో విద్యుత్ డీవీ ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించారు..దీంతో ఎన్నో రోజులుగా చీకటిలో జీవనం సాగిస్తున్న తండా ప్రజలకు ఉపశమనం లభించింది. ఈ సందర్భంగా తండా వాసులు తమ సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, కౌన్సిలర్ ధీరావత్ వెంకటేశ్వర్లుకు, అలాగే వెంటనే స్పందించి విద్యుత్ సౌకర్యం కొరకు స్థలాన్ని పరిశీలించిన విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కౌన్సిలర్ ధీరావత్ వెంకటేశ్వర్లు తెలిపారు. అంతేకాకుండా కరెంటు డివి ఏర్పాటు కొరకు వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, వైరా మున్సిపాలిటీ చైర్మన్ కాపా చంద్రకళ ఎంతగానో కృషి చేశారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తండావాసులు లాల్ ఉపేందర్, నాగరాజు, మల్చూర్ వాలు, దుర్గ ప్రసాద్, బాలాజీ, పండు, ఉప్పి తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## వద్దిరాజు రవిచంద్రకు శుభాకాంక్షలు తెలిపిన మెచ్చా

**అశ్వారావుపేట రూరల్, జూలై 9 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర తొలిముఖ్యమంత్రి, బిఆరఎస్ పార్టీ అధినేత కెసిఆర్ రాజ్యసభ ఎంపి, బిఆరఎస్ పార్టీ డిప్యూటి ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్రని బిఆరఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్గా నియమించారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ బిఆరఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఖమ్మంలో వద్దిరాజు రవిచంద్రను కలిసి శుభాకాం క్షలు తెలిపారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయండి..

**తల్లాడ జులై 9: ప్రభాత వార్త**



రాష్ట్రంలో విద్య ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్న నేపథ్యంలో విద్యార్థులకు పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని శుక్రవారం ఇచ్చిన బందును విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సత్తెనపల్లి నరేష్ పిలుపునిచ్చారు విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు వేల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వం వెంటనే వాటిని భర్తీ చేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న విద్యా శా ఖకు మంత్రి లేరని తద్వారా విద్యావస్థను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయ డమే ధ్యేయంగా పెట్టుకొని సమస్యల పరిష్కారానికి చూపడం లేదన్నారు దీంతో గతం లేని పరిస్థితులు వామపక్ష విద్యార్థి యువజన సంఘాల డి మాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడానికి నివసిస్తూ బందుకు పిలుపు నివ్వడం జరిగిందని యాజమాన్యాలు పాఠశాలను మూసివేయాలని కోరారు

## చేయూత పింఛను రాక ,రోడ్డున పడుతున్న దైన్యం వారిది..

**.కొణిజర్ల జూలై 09ప్రభాత వార్త:**

. గత ప్రభుత్వ హయాం చివరి నుండి నేటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొలువుదీరి, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చి, మొత్తం మీద సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ అమలుకు నోచుకోకపోవడంతో.. ఆదరణ కరు వైన బతుకు జీవులకు చేద్దామంటే పని చేతకాదు, వట్టి చేతులతోపొద్దు కడగపడంతో,కడుపు నిండేదెట్ల బతుకు బండి సాగేదెట్లాని,చేతులు చాచి రోడ్డున పడి సాయం కోసం అర్థించాల్సిన దుస్థితిలోకి జారుతున్నామని, మా గోడు విని దేవుడే లేడా అంటూ పలువురు వృద్ధులు , వికలాంగులు వాపోతున్నారు. పేదల పక్షపాతిగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ , సీఎం రేవంత్ సారూ.. మన ప్రజా ప్రభుత్వంలో నైనా అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత పెన్షన్లు మంజూరు చేసి కడుపు నింపి ఆదుకొని , ఆసరా కల్పించి బతికించమని ముక్త కంఠంతో వృద్ధులు వికలాంగులు, పేద వర్గాల ప్రజలు వేడుకొని ప్రాధేయపడుతున్నారు.

# ఏరియా హాస్పిటల్‌లో మంచినీటి బోరు ఏర్పాటు

## - బోరు ప్రారంభించిన ఎమ్మెల్యే..

**.సత్తుపల్లి జూలై 9 ప్రభాతవార్త :**

నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి లోని ఇటీవల ప్రారంభించిన 100 పడకల ఏరియా హాస్పిటల్ లో రోగులకు, ప్రజలకు, సిబ్బందికి త్రాగినీటి కోసం గత కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నారు. ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే కృషితో సింగరేణి సౌజన్యంతో బోరు వేపించగా, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో దాదాపు మూడు లక్షల రూపాయలు విలువైన మోటార్ను ఏర్పాటు చేయటం జరిగింది. ఇట్టి మంచినీటి మోటార్ను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు గురువారం ప్రారంభించి హాస్పటల్ రోగులకు, సిబ్బందికి, త్రాగినీటి సౌకర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, ఏరియా హాస్పటల్ సూపర్నెంటెన్టెంట్ డాక్టర్ సురేష్ నారాయణ, వైద్యులు డాక్టర్ ఖాసిం, డాక్టర్ సాత్విక్, డాక్టర్ ప్రణయ్, డాక్టర్ వసుమతి దేవి తదితరులు తోపాటు, మున్సిపల్ చైర్, పర్సన్ వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాష, బొంతు సుమలత వేణు, ఏఎంసీ



చైర్మన్ దోమ ఆనంద్ బాబు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, మండల, పట్టణ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గాదే చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, పింగళి సామేలు, మహమ్మద్ కమల్ పాషా, శీను, జీవన్, హాస్పటల్ సిబ్బంది హాజరైన వారిలో ఉన్నారు. సకాలంలో హాస్పటల్లో అడిగిన వెంటనే బోరేసి ,మోటారు సౌకర్యం కల్పించి తాగునీటి సౌకర్యాన్ని కల్పించిన ఎమ్మెల్యేకు హాస్పటల్ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

# నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి...

## - సమావేశంలో తెలుగుదేశం నేతలు..

**సత్తుపల్లి జూలై 9 ప్రభాతవార్త:**

సత్తుపల్లి నియోజకవర్గంలో నెలకొని ఉన్న సమస్యలను,ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు పరిష్కరించాలనిసత్తుపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు ను కోరారు. గురువారం టౌన్ అధ్యక్షులు వినుకొండ రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఖమ్మం జిల్లా నాయకులు కేతినేని.హరీష్ చంద్ర , సీనియర్ నాయకులు పోట్రూ వెంకట రామారావు పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలిఅని, సత్తుపల్లి లోని సింగరేణి ప్రభావిత ప్రాంతాలు అయిన ఎన్టీఆర్ నగర్,జవహర్ నగర్,వెంగళరావు నగర్,కొత్తూరు కిష్టారం గ్రామాలలో నివాసం ఉంటున్న ప్రజలసమస్య గా సింగరేణి నుండి వస్తున్న కాలుష్యం బారీ శబ్దాలతో




బాంబు లు పేల్చుడం వల్ల చాలా ఇల్లు దెబ్బ తినడం వల్ల అట్టి ఇళ్లకు తిరిగి నిర్మించాలని వారు ఎమ్మెల్యేని కోరారు.రానున్న రోజుల్లో బారీ వర్షాలు పడితే సత్తుపల్లి చుట్టూ పక్కల ఉన్న తామర చెరువు అలుగు నీరు కాకర్లపల్లి రోడ్డు, సిద్ధరం రోడ్డు పై వరద నీరు చేరి గత సంవత్సరం ప్రజలకు చాలా ఇబ్బంది పడ్డారు అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షురాలు పలగాని రమ్య, నాయకులు మల్లూరు. మోహన్,రాచర్ల.చంద్రశేఖర్ ఉండవల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రూ.5 లక్షలు ఎల్ఓసి ఇచ్చిన ఎమ్మెల్యే....

**సత్తుపల్లి జూలై 9 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో నివాసం ఉంటున్న షేక్ నజీమా అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న దృష్ట్యా ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో మానవాత దృక్పథంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆమె వైద్యం నిమిత్తం రూ 5 లక్షల రూపాయల ఎల్ఓసిని గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ చేతుల మీదుగా నసీమాకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 8, 9, వార్డుల కౌన్సిలర్లు శరత్ చంద్ర, జగన్నాథం శీను, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాష పాల్గొన్నారు.



# వార్డుల్లో సర్ పోగ్రాముకు తనిఖీ చేసిన ఎమ్మెల్యే...

**సత్తుపల్లి జూలై 9 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మున్సిపాలిటీలోని 3, 18, వార్డుల్లో జరుగుతున్న ఓటర్ల గుర్తింపు ప్రత్యేక కార్యక్రమంను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు తనిఖీ చేశారు. అంబేద్కర్ కాలనీలోని బిఎల్వోలు, బిఎల్ఎ లు, నిర్వహిస్తున్నటువంటి ఇంటింటా సర్ కార్యక్రమాన్ని ఆమె ప్రత్యేకంగా పరిశీలించి స్వయంగా ఓటరు ఫారాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ స్వయంగా పూర్తి చేశారు. ఓటర్ల ఫారాలు తప్పులు లేకుండా పూర్తి చేసి ఓటర్లకు ఎవరికి ఇబ్బంది లేకుండా చేయాలని బిఎల్ఓ లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. మున్సిపాలిటీలోని గాంధీ నగర 6 వా వార్డులో మేకల అరుణకుమారి సొంతంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు గురువారం ప్రారంభించి ఆమెకు అభినందనలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహ్నా కమల్ పాషా ,బొంత సుమలత వేణు, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గాదే చెన్నారావు, పార్టీ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, పింగళి శామ్యూల్, మహమ్మద్ కమల్ పాషా, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యుద్ధ నీతిని మరచి దాడి చేస్తున్న అమెరికా

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్

పెనుబల్లి, జులై 09, ప్రభాతవాన్తాటో ఒప్పందంలోని యుద్ధ నీతిని మరిచి తన ఆయుధ సంపత్తిని విక్రయించడానికి అమెరికా యుద్ధాన్ని ప్రారంభించిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ అన్నారు. పెనుబల్లి మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో గురువారం వి ఎం బంజర్ చలమల సూర్యనారాయణ భవన్లో రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించి ఆయన మాట్లాడుతూ నాటో ఒప్పందంలో చేరిన దేశాలు పాఠశాలలు,,ఆసుపత్రులు జనవాసాలపై యుద్ధ దాడులు చేయవద్దని ఆంక్షలు ఉన్నప్పటికీ వాటిని వ్యతిరేకిస్తూ అమెరికా ఉగ్రవాదులు దాగి ఉన్నారని పేరుతో యుద్ధం చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. యుద్దాల వల్ల ప్రజలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారని చమురు ధరలు పెరగడం



వల్ల అన్ని రకాల వస్తువులకు ధరల విపరీతంగా పెరిగిపోయి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ప్రజలు నెట్టవేయబడ్డారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, చిట్టి మోదుల కృష్ణయ్య, చిమట విశ్వనాథం, కండే సత్యం, చలమాల నరసింహారావు, తడికమళ్ళ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.




# ఐఐఐ టి లో సీటు పొందిన విద్యార్థులకు చెక్కులు

**కల్లూరు, జులై 09, ప్రభాతవార్త:**




కల్లూరు స్థానిక ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ నందు కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో బాసర ఐ ఐ ఐ టి లో సిటు పొందిన రమణ శివనందిని, షేక్ ఫరిదా, కోరుట్ల జోసాత్విక, మోదుగు రాంచరణ్ అనే 4గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 వెల రూపాయలు చెక్కులను స్ఫూర్తి ఫౌండేషన్ ధాతల సహకారంతో విద్యార్థులకు అందించటం జరిగింది. కార్యక్రమంలో పురపాలక చైర్మన్ దారవత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ పేద కుటుంబాలలో పుట్టి ఆర్థిక పరిస్థితులను, తల్లిదండ్రుల కష్టాన్ని విద్యార్థులు అర్థం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో కష్టపడి చదివి ఐ ఐ ఐ టి సిటు సాధించటం నిజంగా గర్వకారణం అని మాట్లాడారు. ఎంఎంసి చైర్మన్ భాగం నీరజ మహిళలు దేనిలో తక్కువ కాదు, అన్ని విభాగల్లో ముందుండాలి మరియు అడపిల్లల మీద ప్రస్తుతం జరుగుతున్న అఘాత్యాలు చూస్తే నిజంగా చాలా బాధ అనిపిస్తుంది, కాబట్టి ప్రతి విద్యార్థి మిమ్మల్ని మీరు సంరక్షి ంచే శక్తిగా ఉండాలి అని బాలికలను ఉద్దేశించి మాట్లాడారు. అదేవిదంగా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి ఉబ్బన బాబురావు మాట్లాడుతూ కష్టపడి చదివి పేదరికమే వారి ఉన్నత చదువులకు అడ్డుగా ఉన్న ఎంతోమంది విద్యార్థులకు ఈ స్ఫూర్తి ఫౌండేషన్ ఒక వేదికగా ఏర్పడి చాలా మందికి ఆర్థిక సహాయం అందించిన ధాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ, రానున్న విద్యా సంవత్సరం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఐ ఐ ఐ టి లో సిటు పొందిన ప్రతిఒక్క విద్యార్థికి ఇదే విధంగా ఆర్థిక చేయూత అందించమని స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ చెప్పిన విషయాన్నీ ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో మండల విద్యా అధికారి మరియు పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ, మున్సిపల్ చైర్మన్, మోహన్ నాయక్ , వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, కౌన్సిలర్ యాస నాగమణి శ్రీకాంత్, ఫౌండేషన్ కమిటీ సభ్యులు యు .బాబురావు, జే .రామకృష్ణ, కె .వెంకటేశ్వర్లు, యు .వేణుబాబు, సిహెచ్ .కృష్ణ, యం .వెంకటేశ్వరావు, ఎస్కె .ముజీమ్, దామాల దయాకర్ రావు ఉపాధ్యాయులు, మీడియా మిత్రులు, ఫౌండేషన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడిని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు

**కల్లూరు, జులై 9, ప్రభాతవార్త:** బైక్ ప్రమాదంలో గాయపడిన ప్రముఖ యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడు మేకల సాంబశివరావు (రాస్కో సాంబ)ను కల్లూరు మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన యువకుడు, రాస్కో సాంబ యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడు మేకల సాంబశివరావు ఇటీవల బైక్ పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన చేతికి తీవ్రమైన ఫ్రాక్చర్ (ఎముకల బ్రేక్) అయింది. విషయం తెలుసుకున్న కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ,శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి సాంబశివరావు నివాసానికి వెళ్లారు. వారితో పాటు మూడో వార్డు కౌన్సిలర్ దాసరి సుధారాణి, 15వ వార్డు కౌన్సిలర్ యాసా నాగమణి శ్రీకాంత్,19వ వార్డు కౌన్సిలర్ ఖమ్మంపాటి రాదా వీరస్వామి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు బొల్లం ఉపేందర్ గౌడ్ తదితరులు బాధితుడిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. వైద్యులను సంప్రదించి మెరుగైన చికిత్స తీసుకోవాలని, త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని వారు ఆకాంక్షి ంచారు.

# పంచాయతీ అభివృద్ధికి సహకరించాలి



నేలకొండపల్లి, జూలై 9 ప్రభాతవార్త:

మేజర్ పంచాయతీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని నేలకొండపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి కోరారు.మేజర్ గ్రామ పంచాయతీ లోని 13 వ వార్డులో నూతనంగా మంజూరైన సీసీ రోడ్ల కు గురువారం సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి మాట్లాడుతూ మేజర్ పంచాయతీలో అన్ని వార్డుల ను దశల వారీగా అభివృద్ధి చేసేందుకు కార్యచరణను రూపొందించినట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా మేజర్ పంచాయతీ అభివృద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. పంచాయతీ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కోరారు. గ్రామ ప్రజలు పంచాయతీ పన్నులు చెల్లించి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎం.మహేష్, వార్డు సభ్యులు కొడిరెక్క వినోద్, మన్నె సుప్రజ, వాసు, మాజీ సర్పంచ్ లు రాయపూడి నవీన్, వెంకన్న, మాజీ ఎంపీటీసీ బొడ్డ బొందయ్య, కాంగ్రెస్ నాయకులు పుసుపులేటి ఉపేందర్, లక్కం ఏడుకొండలు, కొడిరెక్క శ్రీకాంత్, నూకల నరేష్, నాగార్జున, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజికవేత్త అన్నం శ్రీనివాసరావుకు సన్మానం



నేలకొండపల్లి, జూలై 9 ప్రభాతవార్త :

సామాజిక వేత్త అన్నం ఫౌండేషన్ ఛైర్మన్ అన్నం శ్రీనివాసరావుకు గురువారం నేలకొండపల్లి నందు పలువురు ప్రముఖులు ఘనంగా సన్మానించారు. జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలిచిన అన్నం శ్రీనివాసరావు సేవలు వారు కొనియాడారు. అన్నం శ్రీనివాసరావు ఎందరికో స్ఫూర్తిదాయకమని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల రియల్ ఎస్టేట్ కమిటీ అధ్యక్షుడు తెల్లగొర్ల లింగస్వామి, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు జెర్రిపోతుల సత్యనారాయణ, కట్టెకోల చిన్నికృష్ణ, ఉసిరికాయల శ్రీనివాసరావు, డి.శ్రీనివాసరావు, మాగి చక్రపాణి, పొన్నగాని శ్రీనివాసరావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద సభ ను విజయవంతం చేయండి

నేలకొండపల్లి, జూలై 9 ప్రభాతవార్త :

రైతు ఆశీర్వాద సభ ను విజయవంతం చేయాలని కోనాయిగూడెం కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పాకనాటి కన్నారెడ్డి కోరారు. గురువారం కోనాయిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చింతకాని మండలం లోని జగన్నాధపురం లో జరిగే సభకు గ్రామం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సూచనల మేరకు రైతులు పెద్ద ఎత్తున తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామం నుంచి రెండు బస్సులు మహిళలు, రైతులు అధిక సంఖ్యలో తరలి వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం నుంచి లబ్దిపొందిన లబ్దిదారులు సభ కు ఉత్సాహంతో కదం తొక్కనున్నట్లు ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు చెరుకుపల్లి వెంకటమ్మ, కొత్తపల్లి వీరమ్మ, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి రాజేష్, పార్టీ నాయకులు మేకల ఆర్జున్, తిగుళ్ల భవాని, మేకల వెంకటేశ్వర్లు, వడ్లమూడి నర్సయ్య, కొత్తపల్లి నవీన్, తోట సురేష్, ఆనం వెంకటరెడ్డి, బోయిన కొండలు, కుమ్మరి నాగమణి, కర్ల ఆశోక్, మందడి నాగశ్రీను, చెరుకుపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు నుండి రైతు ఆశీర్వాద సభకు భారీగా తరలిరావాలి : తుంబూరు దయాకర్ రెడ్డి

ప్రభాత వార్త ఖమ్మం రూరల్ :

చింతకాని మండలం జగన్నాథపురం వద్ద ఈ నెల 10న శుక్రవారం (రేపు) మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర రైతాంగానికి రూ. 9 వేల కోట్ల రైతు భరోసా నిధులను జమ చేసిన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ చారిత్రాత్మక సభకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి గార్లతో పాటు మన పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు.కావున మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పాలేరు పరిధిలోని ఖమ్మం రూరల్, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలు, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామస్థాయిలో సమన్వయం చేసుకొని ప్రజలను, రైతులను భారీ సంఖ్యలో సభా వేదికకు తరలించి సభను జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పి కొట్టండి: బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి




నేలకొండపల్లి, జూలై 9 ప్రభాతవార్త:

సర్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఓట్లు తొలిగిస్తుందని ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను బిజెపి శ్రేణులు తిప్పికొట్టాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వరరావు పిలుపు నిచ్చారు. సర్ పై బూత్ స్థాయిలో బీజేపీ కార్యకర్తలకు అవగాహన ఉండే విధంగా పార్టీ నాయకులు బాధ్యత తీసుకోవాలని ఆయన చెప్పారు. గురువారం నేలకొండపల్లి గ్రామం నందు సర్ పై పాలేరు నియోజకవర్గ స్థాయిలో మండల బిజెపి నాయకులు, శక్తికేంద్ర ఇంచార్జ్ లకు సర్ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నకిరికంటి వీరభద్రం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ వాస్తవానికి సర్ అనేది ప్రతీ 12 సంవత్సరాల ఒకసారి ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో నడిచే ప్రక్రియ అన్నారు. గతంలో 2002 లో సర్ ప్రక్రియ ఆయన చెప్పారు. ప్రస్తుతం మరోకసారి సర్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ నెల 24 వ తారీకు వరకు సర్ ప్రక్రియ నడుస్తుందని అన్నారు. బూత్ స్థాయిలో బూత్ లెవెల్ ఏజెంట్ లు అధికారుల తో సమన్వయము చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో సర్ జిల్లా కన్వీనర్ శ్యామ్ రాథోడ్, జిల్లా కోశాధికారి కొన్నతం లక్ష్మీనారాయణ, నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు జాటోత్ మధు పాలేర్ టోలి అసెంబ్లీ కన్వీనర్ ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గద్దం వెంకటేశ్వర్లు, సర్ మండల కన్వీనర్లు మల్లెబోయిన గోవిందరావు, నల్లమాస శ్రీనివాస్ , లంకపల్లి సాగర్ , శంకర్ నల్లగట్టు శ్రీనివాస్, మహేందర్, నరేష్, ఉపేందర్, హీరాలాల్ నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి బాజా రామకృష్ణ, ఉపాధ్యక్షులు పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, మండల నాయకులు సయ్యద్ మోహినూద్దీన్, పుట్టా సత్యనారాయణ, గెల్లా చక్రపాణి, కందరబోయిన గోపి, జెల్లా సురేష్, పోతనబోయిన శేషగిరి, లింగనబోయిన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.






# సాంకేతికతను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



నేలకొండపల్లి, జూలై 9 ప్రభాతవార్త:

సాంకేతికతను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎస్సై పి.శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని గౌతమ్ హైస్కూల్ నందు డిజిటల్ క్లాస్ రూమ్ లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై పి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో డిజిటల్ క్లాస్ రూమ్‌ల ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు. దృశ్య, శ్రవణ మాధ్యమాల (డిజిటల్ క్లాసెస్) ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమవుతాయని ఆయన చెప్పారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, వాటిని తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలను, వాటికి దూరంగా ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు ఆయన క్లుప్తంగా వివరించారు. యువత మత్తు పదార్థాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు ఎస్సై పి.శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ట్యాబ్‌లను అందజేశారు. అనంతరం, నేలకొండపల్లి ఎస్సై పి.శ్రీనివాసరెడ్డికి గౌతమ్ హై స్కూల్ యాజమాన్యం శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ స్కూల్ కరస్పాండెంట్ కనపర్తి కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ కనపర్తి నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ చక్రధర్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుకుల పాఠశాల కమిటీలు ప్రమాణాస్వీకారం

నేలకొండపల్లి, జూలై 9 ప్రభాతవార్త:



నేలకొండపల్లి లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల నందు జరిగిన ఎన్నికలలో విజేతలుగా నిలిచిన పలు కమిటీ ప్రతినిధులతో గురువారం ఘనంగా.ప్రమాణాస్వీకారం కార్యక్రమం నిర్వహించారు ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులకు వచ్చిన ఓట్లను ఎన్నికల అధికారి, ప్రిన్సిపాల్ జి.శ్రీలత సమక్షంలో ఓట్ల ను లెక్కించారు. కాలేజీ పీపుల్ లీడర్ (సీపీఎల్) గా కె.స్వాతిక (బైపీసీ సెకండ్ హియర్) 280 ఓట్లు వచ్చాయి. అదే విధంగా స్కూల్ పీపుల్ లీడర్ (ఎసీపీఎల్) గా పదో తరగతి కి చెందిన పి.కీర్తి కి 146 ఓట్లు వచ్చాయి. లిటరరీ లీడర్ గా పదో తరగతి కి చెందిన దుర్గాసౌమ్యశ్రీ కి 214 ఓట్లు వచ్చాయి. కల్చరల్ కమిటీ లీడర్ గా పదో తరగతి కి చెందిన డి.భవిష్య కు 117 ఓట్లు వచ్చాయి. స్పోర్ట్స్ లీడర్ గా 9 వ తరగతి కి చెందిన శ్రీపూజిత కు 126 ఓట్లు రావటంతో వీరిని విజయం సాధించినట్లు ఎన్నికల అధికారిగా ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన ప్రతినిధులతో ప్రమాణాస్వీకారం చేయించారు. విద్యార్థినుల కోసం తాము చిత్తశుద్దితో పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఖమ్మం-బోనకల్ మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం మత్కేపల్లి క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ నేపథ్యంలో ఖమ్మం- బోనకల్ ప్రధాన రహదారిపై ప్రత్యేక ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ సునీల్ దత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఖమ్మం జిల్లా చింతకాని మండలం, మత్కేపల్లి క్రాస్ రోడ్, జగన్నాథపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభకు వచ్చే రైతులు, ప్రజలు, అధికారులు, మీడియా, తదితర వాహనాలు మినహా ఖమ్మం నుండి బోనకల్ కు సాధారణ వాహనాల రాకపోకలు నిలిపివేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ట్రాఫిక్ రద్దీ ని దృష్టిలో పెట్టుకొని ఉదయం 6:00 గంటల నుండి రాత్రి 12:00 గంటల వరకు ఆంక్షలు అమలులో వుంటాయని, ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలు వెళ్లాలని సూచించారు. ఖమ్మం నుంచి వయా పందిళ్లపల్లి, చింతకాని, బోనకల్, ఆంధ్రకు వెళ్లే వాహనాలు నేల కొండపల్లి మీదుగా వెళ్లాలని, అదేవిధంగా బోనకల్లు నుంచి ఖమ్మం వైపు వచ్చే వాహనాలు వైరా మీదుగా రావాలన్నారు. ధాంస లాపురం ఇండి యన్ ఆయిల్ పెట్రోల్ బంకు దగ్గర నుంచి బోనకల్ బ్రిడ్జి వరకు సాధారణ వాహనాల రాకపోకలు అనుమతించ బడదన్నారు. హైద రాబాదు నుంచి మీటింగ్ కి వచ్చే విఐపి వాహనాలు కోదాడ, నేలకొండపల్లి, ముది గొండ లోని వల్లపురం నుంచి మీటింగ్ స్థలం కి త్వరగా చేరు కోవచ్చు. రైతు ఆశీర్వాద సభ కు వచ్చే ప్రజల సౌకర్యార్థం వాహనాల పార్కింగ్ మార్గాలు




చింతకాని మండలం, జగన్నాధపురం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పర్యటన నేపథ్యంలోరైతు ఆశీర్వాద సభ కు వచ్చే ప్రజల సౌకర్యార్థం, ట్రాఫిక్ రద్దీ నివారణకు మండలాల వారీగా ప్రత్యేక వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు చేయడమైనదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ప్రజలు తమకు కేటాయించిన మార్గంలో ప్రయాణించి, సంబంధిత పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే వాహనాలను నిలిపివేయవల సిందిగా విజ్ఞప్తి చేశారు. తమ మండలానికి కేటాయించిన రూట్ ద్వారా మాత్రమే ప్రయాణించాలన్నారు. పోలీసు అధికారులు మరియు ట్రాఫిక్ సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలి. ప్రధాన రహదా రులపై వాహనాలను నిలిపి వేయకుండా సభ విజయవంతానికి సహ కరించాలన్నారు.

# అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఏకం కావాలి

**ఆవైపుగా ఆలోచనలు మొదలయ్యాయి**

**కమ్యూనిజం పట్ల ఆకర్షితులవుతున్నారు.**

**బలమైన ఉద్యమాలకు కార్యచరణ**

**విలేకరుల సమావేశంలో కూనంనేని**

**భద్రాచలం, ప్రభాతవార్త**

దేశంలోని అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఏకం కావాలని, దీనిపై మావోయిస్టు పార్టీ కూడా ఆలోచచేస్తోందని, ఆ దిశగా బలమైన అడుగులు పడే అవకాశం ఉందని, అదే జరిగితే భవిష్యత్ కమ్యూనిస్టులదే అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక రెడ్డి సత్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతా కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని, విద్యార్థులు, యువకులు కమ్యూనిస్టు పార్టీలు ఉండాలని కోరుకుంటున్నారని చెప్పారు. ప్యారిస్ లో మేయర్ గా కమ్యూనిస్టు గెలిచాడని, న్యూయార్క్ కూడా కమ్యూనిస్టు మేయర్ గెలిచాడని, కొత్తగూడెంలో కూడా మేయర్ కమ్యూనిస్టే అని చెప్పారు. దీనినిబట్టి సూచే రోజురోజుకీ కమ్యూనిస్టుల పట్ల ఆదరణ పెరుగుతోందని, పేదలు, కార్మికులు, కర్షకుల తరుపున నిలబడి పోరాటాలు చేసేదికమ్యూనిస్టు పార్టీలే అని చెప్పారు. బిజేపి అధికారం ఉండటంతో ఇష్టానుసారంగా చేస్తోందని, 400లకు పైగా స్థానాల్లో మొన్నటి ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిం చినప్పటికీ భంగ పాటు తప్పలేదని, అయినా రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టి, వైశమ్యాలు



పెంచి అధికారం కోసం వెంపర్లాడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి పరిపాలన కొనసాగడం కష్టమని, వారి పతనం మొదలైందని చెప్పారు. ఏ నాడులేని అసమానతలు దేశంలోకి చొరబడ్డాయని, మతం పేరుతో మనుగడ సాగించేందుకు ప్రయత్నిస్తున్న ఆ పార్టీకి ప్రజల నుండి వ్యతిరేఖ పవనాలు మొదలయ్యాయని చెప్పారు. అయోధ్య రామ మందిర నిర్మాణం విషయంలో లక్షల కోట్ల డబ్బులు, క్వింటాళ్ల కొద్దీ బంగారం, వెండి పోగుసుకుని దోచుకున్నారని మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ ధన దాహమే తప్ప రాముని మీద ప్రేమ కాదని, అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తుండటం చూస్తుంటే అవినీతికి సహకరించిన వారు ఎవరో అర్థమవుతోం దన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజేపి కార్మికులు, రైతులు, కర్షకులకు వ్యతిరేకమైన విధానాలు అవలంభిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలనలో కొంత తడబాటు పడుతోందని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో చతికల పడుతోందని, వాటి అమలుకు గత పాలకుల అప్పులు గుదిబండగా మారాయని చెప్పారు. బిఆర్ఎస్ వాళ్లు చేసిన తప్పులు వారికి తెలుసు కాబట్టి దాని ఆధారంగా కాంగ్రెస్పై ఆరోపణలు చేస్తున్నారు. ఆ ఆరోపణలను సరిచేసుకుని పూర్తి స్థాయిలో ముందుకు సాగాలని అన్నారు. కమ్యూనిస్టులుగా తమ కార్యకర్తలు, నాయకుల్లో రాజకీయ చైతన్యాన్ని నింపి బలమైన ప్రజా ఉద్యమాలు చేసేందుకు నిర్ణయించామని, ఇందులో భాగంగా ప్రతీ పేదవాడికి భూమి, ప్రతీ గుడిసెకు పట్టా అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. విద్యార్థులు, యువజనులు, మహిళలు, దళితులు, సబ్బండ వర్గాల సమస్యలపై, మెడికల్ కుంభకోణాలపై, కార్పోరేట్ దోపిడీపై పోరాటాలకు సిద్ధమవుతున్నామన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కమ్యూనిస్టుల ప్రభావంగా బలంగా ఉండేలా, మరిన్ని అసెంబ్లీ స్థానాలు గెలిచే విధంగా రూపకల్పన చేసుకొని ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.



# రైతుల ఖాతాల్లో వేయి తొమ్మిది కోట్లు నిదులు విడుదల

**తొమ్మిది ఎకరాల నుంచి 54 ఎకరాల లోపు రైతులకు రైతు భరోసా**

**10 ఏళ్లలో బిఆర్ఎస్ రైతులకు ఓరగబెట్టినది ఏమిలేదు**

**రెండున్నర ఏళ్లలోనే 35,835 కోట్లు రైతులకు అందించాము**

**వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపేట**

**విలేకరుల సమావేశంలో భట్టి వెల్లడి**

**చింతకాని ప్రభాతవార్త జూలై 9**

ఈనెల 10వ తేదీన మాత్కేపల్లి క్రాస్ రోడ్ లో సీఎం రేవంత్ రెడ్డి చేతులు మీదగా వేయి 9 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో వేసేందుకు నిధులు విడుదల చేయడం జరుగుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు మండల పరిధిలోని లచ్చుగూడెం గ్రామంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రస్తుతం ఎకరం నుంచి 8 ఎకరాల లోపు రైతులకు రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్లో 7750 కోట్ల రూపాయలు వేయటం జరిగిందన్నారు మిగిలిన 9 ఎకరాల నుంచి 54 ఎకరాల లోపు ఉన్న రైతులకు వేయి 9 కోట్ల రూపాయల నిధులను బహిరంగ సభలో రేవంత్ రెడ్డి విడుదల చేయడం జరుగుతుందని ఆయన అన్నారు వ్యవసాయాన్ని నమ్ముకొని బ్రతికే రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్ను దన్నుగా ఉండి అనేక వ్యవసాయ రంగానికి సంబంధించిన అనేక నిధులను రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు రైతు రుణమాఫీ ,పంట బోనస్ ,రైతు ఇన్సూరెన్స్ , క్రాప్ డ్యామేజీ ,క్రాఫ్ ఇన్సూరెన్స్ వ్యవసాయ యాంత్రికా పనిముట్లు ఇతరత్రా వంటి వాటిని రైతు సోదరులకు అందజేయడం జరిగిందన్నారు రాష్ట్రంలోనే వ్యవసాయం అంటే ఖమ్మం అని ఖమ్మం అంటేనే వ్యవసాయం అని అటువంటి వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు ఈ నెల 10వ తేదీన జరిగే రైతు ఆశీర్వాద సభకు మూడు లక్షల మంది రైతన్నలు హాజరవుతారని ఆయన తెలిపారు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో అతిపెద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నాం కాబట్టి జిల్లా నలుమూలల నుంచి లక్షలాదిగా రైతన్నలు తరలిరావాలని ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లచ్చుగూడెం సర్పంచ్ కొప్పుల ఝాన్సీ మాజీ ఎంపిటిసి కొప్పుల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు

# సామాజికవేత్త అన్నం శ్రీనివాసరావుకు ఘనంగా సన్మానం

**నేలకొండపల్లి, జూలై 9 ప్రభాతవార్త**

సామాజిక వేత్త అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుకు గురువారం నేలకొండపల్లి నందు పలువురు ప్రముఖులు ఘనంగా సన్మా నించారు. జిల్లాలో అనేక



సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలిచిన అన్నం శ్రీనివాసరావు సేవలు వారు కొనియాడారు. అన్నం శ్రీనివా సరావు ఎందరికో స్ఫూర్తిదాయకమని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల రియల్ ఎస్టేట్ కమిటీ అధ్యక్షుడు తెల్లగొర్ల లింగస్వామి, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు జెర్రిపోతుల సత్యనారాయణ, కట్టెకోల చిన్నికృష్ణ, ఉసిరికాయల శ్రీనివాసరావు, డి.శ్రీనివాసరావు, మాగి చక్రపాణి, పోన్నగాని శ్రీనివాసరావు, కడియాల నరేష్ పాల్గొన్నారు.

# ప్రతి భూమి సరిహద్దులను ఖచ్చితంగా నిర్ధారించాలి

**ప్రతి భూమికి భూధార్ యూనిక్ నంబర్ కేటాయింపు**

**రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్**

**కొత్తగూడెం, జూలై 9 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపుగా భూధార్ యూనిక్ నంబర్ కేటాయించే లక్ష్యంతో చేపడుతున్న భూముల రీ సర్వేను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో భూముల రీ సర్వే, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, సర్వేయర్ల శిక్షణ, సాంకేతిక ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ... మొదటి దశలో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. డీజీపిఎస్, రోవర్స్, జిఐఎస్ సాంకేతికతను వినియోగించి ప్రతి



భూమి సరిహద్దులను ఖచ్చితంగా నిర్ధారించి, ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపుగా భూధార్ యూనిక్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు. రీ సర్వే ప్రారంభానికి ముందు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజాప్రతినిధులు, రైతులు, భూ యజమానులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. సర్వేయర్లకు సమగ్ర శిక్షణ ఇచ్చిన అనంతరమే రీ సర్వేను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అలాగే భూ భారతి కింద అందుతున్న దరఖాస్తులు 60 రోజులకు మించి పెండింగ్‌లో ఉండకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన రెవెన్యూ సేవలు అందేలా అన్ని జిల్లాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఐడిఓసి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాలో రీ సర్వేను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి, రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. భూ భారతి వెబ్‌సైట్‌లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను ముఖ్య కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన కలెక్టర్ అంకిత్, వాటి పరిష్కారానికి తగిన సాంకేతిక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వెబ్‌సైట్ సమస్యలు పరిష్కారమైతే దరఖాస్తుల పరిశీలన మరింత వేగవంతమై, ప్రజలకు సేవలు సకాలంలో అందుతాయని వివరించారు.